

క్వాంటమ్‌లో అమరావతి గ్లోబల్ లీడర్: సీఎం

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు



సమ్మర్‌లో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తున్నారా..?

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 12 ఏప్రిల్, 2026 | సంపుటి : 05 / సంచిక : 68/ పేజీలు : 12 / వెల : రూ.5/-




## చోరబాటుదారులు సామాను
# సర్దుకోండి..!!

అక్రమార్కులను వదిలిపెట్టబోము" : ప్రధాని మోదీ

పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ సందడి పెరుగుతోంది. శనివారం (ఏప్రిల్ 11) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కట్వా నుండి బెంగాల్ ప్రజల మనోభావాలను వివరిస్తూ ఒక వీడియోను పంచుకున్నారు. తన వెనుక ఉన్న జనసమూహాన్ని చూపిస్తూ, "దేశవాసులారా, మీరు బెంగాల్ ప్రజల మనోభావాలను చూడవచ్చు" అని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ సందడి పెరుగుతోంది. శనివారం (ఏప్రిల్ 11) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కట్వా నుండి బెంగాల్ ప్రజల మనోభావాలను వివరిస్తూ ఒక వీడియోను పంచుకున్నారు. తన వెనుక ఉన్న జనసమూహాన్ని చూపిస్తూ, "దేశవాసులారా, మీరు బెంగాల్ ప్రజల మనోభావాలను చూడవచ్చు" అని ఆయన అన్నారు. కొన్ని రోజుల క్రితం బీహార్, మహారాష్ట్ర, హర్యానాలలో మనం చూశామని, ఎక్కడైతే అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారో, మహిళలు ఓటు వేయడానికి ముందుకు వచ్చారో, అక్కడ బీజేపీ-ఎన్డీఏ భారీ మెజారిటీతో గెలిచిందని ప్రధాని మోదీ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లా, కట్వాలో ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "చొరబాటుదారులు తమ సామాను సర్దుకోవడం ప్రారంభించాలి; ఇప్పుడు వెళ్ళిపోవాల్సిన సమయం. అక్రమ వలస దారులకు సహాయం చేసే వారిని వదిలి పెట్టబోము" అని అన్నారు. బర్ధమాన్‌లో వేలాది మందితో జరుగుతున్న ఈ ర్యాలీ బెంగాల్‌లో కూడా జరగ బోతోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ దృశ్యం మే 4వ తేదీన వెలువడే ఫలితాలకు ఒక ట్రైలర్ లాంటిదన్నారు. "ఈ ఎన్నికలలో మీ ఉత్సాహాన్ని, మీ శక్తిని, మీ సంకల్పాన్ని నేను చూస్తున్నాను...

..2వ పేజీలో



## మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్
# ఆసక్తికర కామెంట్లు

- రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు
- రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలపాలనేది ప్రభుత్వం లక్ష్యం

**అమరావతి:** మంత్రి టీజీ భరత్ వ్యాయామం చేస్తూ బల్లపైకి ఎగురుతున్న వీడియోపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అడ్డంకులు అధిగమిస్తున్నారంటూ లోకేశ్ ఎక్స్‌లో సరదా పోస్టు పెట్టారు. రాష్ట్రంలో పెట్టు బడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందిం చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలపాలనేది ప్రభుత్వం లక్ష్యమని లోకేశ్ స్పష్టంచేశారు.

## మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే...!!
# కఠినంగా వ్యవహరించండి..!!



- కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా
- మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలి
- బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదు
- బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశం

**అమరావతి:** కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టంచేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

## జగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే....
# సమాధానమిస్తుంది

- పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు
- 'జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది
- పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు...
- హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి
- సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది
- అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది : సీఎం చంద్రబాబు

**అమరావతి:** పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. పార్టీ నాయకుల శిక్షణ తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కొద్దిసేపు ముచ్చటించారు. "జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది" అని సీఎం స్పష్టం చేశారు.

## విదర్భ, మరాఠ్వాడ, నాందేడ్‌లో
# కంపించిన భూమి..

వణికిన జనం.. భయంతో పరుగులు..!

మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడ ప్రాంతాల్లో భూమి కంపించింది. హఠాత్తు పరిణామంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. పర్భణి , నాందేడ్, హింగోలి, వాషిం, యవత్మాల్‌లలో స్వల్ప భూకంప ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం. కొన్ని చోట్ల , భూకంప తీవ్రత కారణంగా ఇళ్ల గోడల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. పైకప్పులు కదిలిపోయాయి.

## మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా...
# వ్యవహరించండి: సీఎం చంద్రబాబు


- కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా
- మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలి
- బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదు...
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశం



**అమరావతి:** కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టంచేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.




## వెనక్కి వచ్చి.. రాహుల్‌తో మోదీ
# మాటామంతి

పార్లమెంట్ ప్రాంగణంలో శనివారం ఉదయం ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఎప్పుడూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొనే ప్రధానమంత్రి మోదీ- కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా నివాళు లర్పించేందుకు రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు నాయకులు పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణా స్థల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభాపక్ష నేత జేపీనడ్డా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర నేతలను మోదీ పలకరించి, ముందుకువెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒకదానిపై ఒకటి తీవ్ర విమర్శలు చేసుకుంటున్న ఈ సమయంలో వీరిమధ్య చోటుచేసుకున్న ఈ చిన్నపాటి సంభాషణ ఆకట్టుకుంటోంది.

## అందరికీ సమాన అవకాశాలు,
# ఒకే చట్టం..!!

బెంగాల్‌లో యూసీసీని అమలు చేసి తీరుతామన్న అమిత్ షా

బెంగాల్‌లోని చట్నా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఒక ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ అవినీతి కారణంగా అవకాశాలు కోల్పోయిన యువతకు బీజేపీ వయో సడలింపు కల్పిస్తుందని అన్నారు.



బెంగాల్‌లోని చట్నా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఒక ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ అవినీతి కారణంగా అవకాశాలు కోల్పోయిన యువతకు బీజేపీ వయో సడలింపు కల్పిస్తుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామన్నారు. అందరికీ ఒకే చట్టం ఉంటుంది, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, విధులు ఉండేలా చూస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం

..2వ పేజీలో

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



# "చోరబాటుదారులు సామాను సర్దుకోండి..!!

**(మొదటిపేజి తరువాయి)** ఇది భయంపై విశ్వాసం సాధించిన విజయానికి ఒక ప్రకటన. బెంగాల్ మార్పునకు సిద్ధంగా ఉంది. అస్సాం, కేరళ, పుదుచ్చేరిలలో ఇప్పటికే పోలింగ్ జరిగింది. అక్కడ భారీగా ఓటర్లు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఓటు వేశారని" ప్రధాని మోదీ అన్నారు. టీఎంసీపై ఉన్న భయాన్ని తొలగించి, దానిని విశ్వాసంగా మార్చడమే మోదీ గ్యారెంటీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ గ్యారెంటీని ఎలా నెరవేరుస్తారనేది బీజేపీ మేనిఫెస్టోలో ఉంది. అవినీతి, శాంతిభద్రతలపై బీజేపీ ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేస్తుందని, తద్వారా ప్రతి టీఎంసీ గూండా, ప్రతి అవినీతిపరుడైన ఎమ్మెల్యే, మంత్రిని చట్టపరంగా జవాబుదారీగా చేయవచ్చని ఆయన అన్నారు.



ఇది 15 ఏళ్ల క్రూరమైన ప్రభుత్వ పాలనపై పూర్తి వివరాలను అందిస్తుందని ఆయన చెప్పారు. బెంగాల్‌ను అభివృద్ధిలో కొత్త శిఖరాలకు తీసుకెళ్తామని బీజేపీ ప్రతిజ్ఞ చేసిందని ప్రధాని మోదీ అన్నారు. బెంగాల్ బీజేపీ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. మీకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడానికి ఒక రోడ్‌మ్యాప్ అందులో ఉంది. ఈ అద్భుతమైన మేనిఫెస్టోపై బెంగాల్ బీజేపీ సహచరులందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. టీఎంసీ క్రూరమైన ప్రభుత్వంపై ఉన్న భయాన్ని విశ్వాసంగా మార్చడమే మోదీ హామీ. మరి ఈ హామీని ఎలా నెరవేరుస్తారనే... ఈ పూర్తి బ్లూప్రింట్ బీజేపీ మేనిఫెస్టోలో ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## విదర్భ, మరాఠ్వాడ, నాందేడ్‌లో

# కంపించిన భూమి..

### వణికిన జనం.. భయంతో పరుగులు..!

**మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడ ప్రాంతాల్లో భూమి కంపించింది. హఠాత్తు పరిణామంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. పర్భణి , నాందేడ్ , హింగోలి, వాషిం , యవత్మాల్‌లలో స్వల్ప భూకంప ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం. కొన్ని చోట్ల , భూకంప తీవ్రత కారణంగా ఇళ్ల గోడల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. పైకప్పులు కదిలిపోయాయి.**



మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడ ప్రాంతాల్లో భూమి కంపించింది. హఠాత్తు పరిణామంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. పర్భణి , నాందేడ్ , హింగోలి, వాషిం , యవత్మాల్‌లలో స్వల్ప భూకంప ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం. కొన్ని చోట్ల , భూకంప తీవ్రత కారణంగా ఇళ్ల గోడల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. పైకప్పులు కదిలిపోయాయి. ఈ ఆకస్మిక స్వల్ప ప్రకంపనలు జనంలో భయాన్ని వ్యాపింపజేశాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ప్రకంపనలు సుమారుగా ఉదయం 8:46 గంటలకు సంభవించాయి. శనివారం (ఏప్రిల్ 11) ఉదయం సుమారు 8:47 గంటలకు హింగోలి జిల్లాలో స్వల్ప భూకంప ప్రకంపనలు సంభవించాయి. హింగోలి జిల్లాలో అప్పుడప్పుడు భూకంప ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే, ఈసారి భూకంపం తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. భూకంపం సంభవించిన తర్వాత, అనేక గ్రామాల్లోని ఇళ్లలో ఉంచిన పాత్రలు, వస్తువులు కింద పడిపోయాయి. చాలా ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడినట్లు ప్రాథమిక సమాచారం వెలుగులోకి వచ్చింది . ఈ భూకంపం హింగోలి, నాందేడ్ , పర్భణి జిల్లాల్లో ఎక్కువగా సంభవించిందని అధికారులు తెలిపారు. హింగోలి జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ భూకంప ప్రకంపనలు సంభవించాయని, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అయితే, భూకంపం తర్వాత భయపడిన పౌరులు వెంటనే తమ ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. ప్రమాదంలేదని, ప్రజలు భయపడవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ భూకంపానికి సంబంధించి అధికారికంగా ఇంకా ఎలాంటి రికార్డు నమోదు చేయనప్పటికీ, అధికారులు దీనిపై సమీక్ష జరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ భూకంప కేంద్రం పాంగ్రా షిండే గ్రామం అని, రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.7గా నమోదైందని తెలిసింది. మరోవైపు , నాందేడ్‌లో కూడా భూకంపం స్వల్ప ప్రకంపనలు సంభవించాయి . నగరంలోని సిడ్కో , వజీరాబాద్, ఆనంద్ నగర్, తరోడా సంగవి ప్రాంతాలలో ఈ ప్రకంపనలు బలంగా సంభవించాయి. అందిన సమాచారం ప్రకారం , ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 4.7 తీవ్రతతో సంభవించినట్లు తెలిసింది . ఈ భూకంప కేంద్రం వాస్మత్‌లోని పాంగ్రా షిండేలో 10 కిలోమీటర్ల లోతులో, హింగోలి జిల్లాలో కేంద్రీకృతమైంది. ఇదిలా ఉండగా , యవత్మల్ జిల్లాలోని పుసాద్ తాలూకాలోని షెబల్పింప్రి ప్రాంతంలో స్వల్ప ప్రకంపనలు సంభవించాయి . ఈ ప్రకంపన ఉదయం 8:45 గంటలకు సంభవించింది .

## ఓవైపు నిప్పుల కొలిమి..మరోవైపు పిడుగుల వాన..

### ఏపీలో వింత వాతావరణం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణం చిత్ర విచిత్రంగా మారుతోంది. జనం భానుడి భగభగలకు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే, మరోవైపు పిడుగులతో కూడిన అకాల వర్షాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయి. రాష్ట్రంలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. విపత్తుల నిర్వహణ సంస్థ గణాంకాల ప్రకారం, ఏప్రిల్ 11 శనివారం రాష్ట్రవ్యాప్తంగా 66 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 79 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణశాఖ వెల్లడించింది. విజయనగరం లో 20 మండలాలు, పార్వతీపురం మన్యం లో 14 మండలాలు, శ్రీకాకుళంలో 8, అల్లూరి సీతారామరాజు , పోలవరంలో 6, అనకాపల్లి లో 5, కాకినాడ 2, తూర్పుగోదావరి 4, ఏలూరు 3, ఎన్టీఆర్ 3 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం వుందని, జనం అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది. అవసరమైతే తప్ప మధ్యాహ్నం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు తెలంగాణ, రాయలసీమ , తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. అకాల వర్షాల సమయంలో ఉరుములు, మెరుపులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు, గొర్రెల కాపరులు చెట్ల కింద ఉండరాదని సూచించారు.



### టోల్‌గేట్ దాటుతుండగా కారుపై పడిపోయిన

# సిమెంట్ ట్యాంకర్..

**ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్‌గేట్ దగ్గర ఘోర ప్రమాదం జరిగింది. టోల్ గేట్ దాటుతున్న క్రమంలో ఓ సిమెంట్ ట్యాంకర్ అదుపుతప్పి పక్కనే వెళ్తున్న కారుపై పడిపోయింది. భారీగా ఉన్న ట్యాంకర్ మీద పడడంతో కారు నుజ్జునుజ్జు అయింది. వెంటనే అలర్ట్ అయిన టోల్ సిబ్బంది ట్యాంకర్‌ను తొలగించే ప్రయత్నంలో ఉన్నారు.**



ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్ గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అటుగా వెళ్తున్న ఓ బారీ సిమెంట్ ట్యాంక్ టోల్‌గేట్ దాటే క్రమంలో అదుపుతప్పి పక్కనే వెళ్తున్న ఓ కారుపై పడిపోయింది. హెవీ లారీ పడడంతో కారు మొత్తం నుజ్జునుజ్జయింది. ప్రమాదాన్ని గమనించిన టోల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు జేసీబీ సహాయంతో ట్యాంకర్‌ను కారు పై నుంచి తొలగించేందుకు ప్రయత్నాలు చేపట్టారు. సరిగ్గా టోల్‌గేట్ వద్ద ప్రమాదం జరగడంలో టోల్ ప్లాజా సమీపంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్యాంకర్‌లో లోడ్ ఉండడంతో ట్యాంకర్ తొలగించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే కారులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారన్న విషయంపై మాత్రం ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. వాళ్ల పరిస్థితి ఏంటో అనేది ఇంకా తెలియదు.

# అందరికీ సమాన అవకాశాలు, ఒకే చట్టం..!!

**(మొదటిపేజి తరువాయి)** చేశారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలలో, అస్సాం తర్వాత బీజేపీ ఈ హామీ ఇచ్చిన రెండవ రాష్ట్రం పశ్చిమ బెంగాల్. అయితే, ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తామని బీజేపీ హామీ ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. జాతీయ స్థాయిలో ఉమ్మడి చట్టాన్ని తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ చాలాకాలంగా మాట్లాడుతున్నప్పటికీ, అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ కూడా 'లౌకిక పౌర స్మృతి' గురించి మాట్లాడారు. ఇది వివక్షను తొలగించి, రాజ్యాంగ స్ఫూర్తిని బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి, యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అంశం దశాబ్దాల తరబడి కొనసాగిన సైద్ధాంతిక నిబద్ధతకు, సంకీర్ణ రాజకీయాల వాస్తవికతకు, అనివార్యతకు నిదర్శనంగా నిలిచింది. యూసీసీతో పాటు రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు అనేవి బీజేపీకి మూడు కీలక సైద్ధాంతిక అంశాలు. మోదీ ప్రభుత్వ హయాంలో బీజేపీ రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు అనే రెండు కీలక సైద్ధాంతిక వాగ్దానాలను నెరవేర్చింది. కానీ, యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేయాలన్న మూడవ వాగ్దానం జాతీయ స్థాయిలో నెరవేరలేదు. అందుకే ఆ పార్టీ దీనిని రాష్ట్రాల వారీగా కొనసాగించాలని నిర్ణయించుకుంది. బీజేపీ ఎన్నికల వారీ మేనిఫెస్టోల చరిత్రను పరిశీలిస్తే, "ఒకే దేశం, ఒకే చట్టం" (యూసీసీ) సాధించే మార్గం సులువుగా లేదని తెలుస్తుంది. యూసీసీ దిశగా బీజేపీ ప్రయాణం 1980లలో ప్రారంభమైంది. భారతీయ జనసంఘ్ మార్గాన్ని అనుసరిస్తూ, బీజేపీ యూసీసీని ఆర్టికల్ 44 కింద ఒక రాజ్యాంగ బాధ్యతగా ప్రదర్శించింది. అయితే, 1996 బీజేపీ మేనిఫెస్టోలో యూసీసీని చేర్చినప్పటికీ, సంకీర్ణ పరిమితుల




కారణంగా అది 1998 -- 1999 మేనిఫెస్టోలలో లేదు. 1998లో అటల్ బిహారీ వాజ్‌పేయి 20కి పైగా ప్రాంతీయ పార్టీల నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఆ కూటమిలోని సమతా పార్టీ, టీడీపీల కారణంగా యూసీసీ హామీ వాయిదా పడింది. అయితే, యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఆ పార్టీ ఎప్పటికప్పుడు యూసీసీ అంశాన్ని లేవనెత్తింది. తదనంతరం బీజేపీ తన 2014, 2019, 2024 ఎన్నికల ప్రణాళికలలో యూసీసీకి ప్రాధాన్యతనిచ్చింది. అయితే, 2024లో మోదీ ప్రభుత్వ మెజారిటీ పెళుసుగా ఉండటంతో, పాత మిత్రపక్షాలైన నితీష్ కుమార్, టీడీపీ తిరిగి రంగంలోకి దిగాయి. దీంతో యూసీసీ హామీని పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడుకు, బీహార్‌లో నితీష్ కుమార్‌కు ముస్లిం ఓటర్ల మద్దతు ఉండటంతో, వారు యూసీసీ విషయంలో జాగ్రత్త వహించారు.

UCCని **అమలు చేసిన తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్...** అందుకే యూసీసీపై ముందుకు వెళ్లే ముందు విస్తృతమైన చర్చలు, సంప్రదింపులు జరపాలని ఇరు పక్షాలు వాదించాయి. దీని తరువాత, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా యూసీసీని అమలు చేసే కొత్త విధానాన్ని బీజేపీ ప్రతిపాదించింది. జనవరి 2025లో యూసీసీని అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలవగా, దాదాపు ఒక సంవత్సరం తరువాత మార్చి 2026లో గుజరాత్ కూడా కఠినమైన యూసీసీ చట్టాన్ని ఆమోదించింది. తాజాగా అస్సాం అసెంబ్లీ ఎన్నికల కోసం విడుదల చేసిన తమ మేనిఫెస్టోలో, ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోగా యూసీసీని అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా యూసీసీని చేర్చనున్నారు. మధ్యప్రదేశ్‌లో, ఈ ఏడాది దీపావళి నాటికి రాష్ట్రంలో యూసీసీ చట్టాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్ర స్థాయిలో సంకీర్ణ పరిమితులు ఉన్నప్పటికీ, బీజేపీ తన రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా యూసీసీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకువెళ్తోంది. తద్వారా, రాష్ట్రాల స్థాయిలో మాత్రమే అయినా, యూసీసీ ఎప్పటికైనా జాతీయ స్థాయిలో వాస్తవరూపం దాల్చగలదు.

# సంపాదకీయం

## ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్ ప్లాజా వద్ద

# ఘోర ప్రమాదం..

ఎన్టీఆర్ జిల్లా: కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బీఎండబ్ల్యూ కారుపై సిమెంట్ ఫ్లయాస్ లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు.. టోల్ కట్టేందుకు ప్లాజా వద్ద ఆగింది. వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి దానిపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఏపీ, తెలంగాణ హైకోర్టుల సీనియర్ న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావు మృతిచెందారు. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన టోల్ గేట్ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో అతి కష్టంగా మీద లారీని పైకి లేపారు. ప్రమాద సమయంలో కారులో శ్రీనివాసరావు ఒక్కరే ఉన్నారని, ఆయనే డ్రైవ్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదంతో విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. శనివారం కావడంతో రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉంది. కాగా, వాహనాలు ప్రస్తుతం ఒకవైపు మాత్రమే నడుస్తున్నాయి.

## క్వాంటమ్‌లో అమరావతి

# గ్లోబల్ లీడర్: సీఎం

### ఏపీలో సరికొత్త చరిత్రకు శ్రీకారం: మంత్రి లోకేశ్

**అమరావతి :** క్వాంటమ్ కంప్యూటర్‌లో అమరావతి గ్లోబల్ లీడర్ అని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ఈ నెల 14న వరల్డ్ క్వాంటమ్ కంప్యూటర్ డే సందర్భంగా అమరావతి



క్వాంటం వ్యాలీలో రెండు క్వాంటమ్ కంప్యూటర్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అవి పరిశోధనలకు మాత్రమే కాదని.. ప్రపంచ స్థాయి నాయకత్వానికి పునాదిగా పేర్కొన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రతిభ, సాంకేతికత, దృఢసంకల్పం కలిసే స్థలమని సీఎం స్పష్టం చేశారు. కాగా, రాష్ట్రంలో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుడుతున్నామని మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో దేశంలో మొట్టమొదటిసారిగా అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోనూ, గన్నవరం మేధా టవర్స్‌లోనూ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన క్వాంటమ్ కంప్యూటర్లను, హార్డ్‌వేర్ టెస్ట్ బెడ్‌లను ప్రారంభిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు.

**యనమలకు సీఎం పరామర్శ...** టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిని సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో యనమలకు వైద్యులు స్టంట్ వేశారు. శనివారం ఆయనకు చంద్రబాబు ఫోన్ చేశారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఆలయాలే టార్గెట్

### చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠా అరెస్ట్

**ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల దొంగల ముఠాను ప్రకాశం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4.70 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.**



**ఒంగోలు :** ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల దొంగల ముఠాను ప్రకాశం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4.70 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శనివారం ఒంగోలులో వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన అనికేత్ కైలాస్ కసరోడ్, సునీల్ దేవరావు, మనీష్‌గోపాల్ వడివేలుతోపాటు మరో ఇద్దరు బాలురు ముఠాగా ఏర్పడి ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. శనివారం ఈ ముఠా అద్దంకి మండలం సింగరకొండ ఆంజనేయస్వామి ఆలయం వద్ద పొలాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అద్దంకి రూరల్ సీఐ డి.మల్లికార్జునరావు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పలు ఆలయాల్లో చోరీలకు పాల్పడినట్లు తేలింది. వారిని అరెస్టు చేసి మొత్తం 9 కిలోల వెండి, 19 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

## సమ్మర్‌లో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తున్నారా..?

### రైల్వేశాఖ నుంచి శుభవార్త..

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. వీరి కోసం ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి వచ్చింది. వేసవి సెలవుల కారణంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్తుంటారు. దీంతో రైళ్లు ప్రయాణికులతో నిండిపోతుండటంతో ఇబ్బంది పడుతున్నారు. తిరుపతి వెళ్లే రైళ్లల్లో నిరంతరం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో రైల్వేశాఖ ఈ మార్గంలో ఎప్పటికప్పుడు ప్రత్యేక రైళ్లను నడుపుతూ ఉంటుంది. అందులో భాగంగా ఇప్పుడు రద్దీ దృష్ట్యా మరికొన్ని రైళ్లను అందుబాటులోకి తెచ్చింది. వాటి వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.



**తిరుపతికి ప్రత్యేక రైళ్లు...** తిరుపతి-చర్లపల్లి, చర్లపల్లి-తిరుచానూరు, తిరుపతి-అకోలా, నాందేడ్-తిరుచానూరు, కాకినాడ టౌన్-మైసూర్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఇవి సర్వీసులు అందించనున్నాయి. చర్లపల్లి-తిరుచానూరు రూట్లో ఏప్రిల్ 12 నుంచి 15 వరకు ప్రత్యేక రైళ్లు నడవనుండగా.. తిరుపతి-చర్లపల్లి మార్గంలో 14 నుంచి 16వ తేదీల మధ్య అందుబాటులో ఉంటాయి. ఇక తిరుపతి-శ్రీకాకుళం మధ్య హంసఫర్ వీక్లీ రైలు ప్రవేశపెట్టారు. శ్రీకాకుళం-తిరుపతి(17440) రైలు ఈ నెల 13న శ్రీకాకుళం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుంది. ఇక తిరుపతి-శ్రీకాకుళం ట్రైన్(17439) తిరుపతిలో ఈ నెల 19న సాయంత్రం 4.55కి బయల్దేరుతుంది. ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకొట, యలమంచలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్త వలస, విజయనగరం, బీపురుపల్లి రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.

## ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా

# ప్రజల్లోకి తీసుకెళ్లండి

**సమాజం మార్పులో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కీలక పాత్ర:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు ఏప్రిల్ 11సూర్య న్యూస్:** ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో సోషల్



మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లలో ఉందని, వారు సమాజానికి సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజయ గాథల తో పాటు బాల్య వివాహాలు, అక్షరాస్యత పెంపు, బహిరంగ మల విసర్జన నిర్మూలన లాంటి సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని, దీని ద్వారా భూమి సారవంతం పెరిగి మంచి దిగుబడులు సాధ్యమవుతాయని వివరించారు. ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న పనులను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని, సమాజ అభివృద్ధి, విద్యా విస్తరణ, సామాజిక సమస్యల పరిష్కారంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమాచార శాఖ డిడి జయమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే...

# జయంతి వేడుకలు

**కావలి ఏప్రిల్11 సూర్య న్యూస్ :** పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టీడీపీ నాయకులు షేక్ ఇంతియాజ్ టీడీపీ నాయకులు, మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ షేక్



ఇంతియాజ్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ ఇంతియాజ్ మాట్లాడుతూ.. "బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. సమాజంలో అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి అమోఘం. మహిళా సాధికారత కోసం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు ఆయన. పూలే దంపతుల ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలి," అని పేర్కొన్నారు.సమాజంలో అసమానతలు తొలగిపోయి, అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నదే పూలే కల అని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పూలే ఆశయాల సాధన దిశగా నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## పేదల పట్ల ఉదారత చాటుకున్న

# రామ్మోహన్ రావు మాస్టారు

**పార్వతీపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఉపాధ్యాయులు కంచు మోజు రామ్మోహన్ రావు పేదల పట్ల ఉదారత చాటుకున్నారు.



తమ కుమార్తె తేజస్వి జన్మదినం సందర్భంగా శనివారం పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి పేదలకు ఆహార పొట్లాలు అందజేశారు. అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం అలవాటుచేసుకోవాలని కోరారు.

## భగత్ సింగ్ కాలనీలో పోలీసుల

# 'కార్డన్ సెర్చ్' అణువణువూ జల్లెడ..!

**ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో పుంగనూరులో ముమ్మర తనిఖీలు**

**మదనపల్లి/పుంగనూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** ఇంకా సూర్యకిరణాలు సరిగ్గా నేలను తాకకముందే శనివారం పుంగనూరులోని భగత్ సింగ్ కాలనీ ఒక్కసారిగా ఖాకీల





పహారాలోకి వెళ్లిపోయింది.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో,మదనపల్లి సబ్ డివిజన్ పోలీసు యంత్రాంగం అలికిడి లేకుండా కాలనీని చుట్టుముట్టింది.నేర రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన ఈ 'కార్డన్ సెర్చ్' ఆపరేషన్, అణువణువునూ జల్లెడ పడుతూ సాగింది.సుమారు 50 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా విడిపోయి,కాలనీలోని ప్రతి సందును,ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించడంతో పాటు,సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించేందుకు రికార్డులను పరిశీలించారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అత్యంత వ్యూహాత్మకంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.సోదాలు కేవలం తనిఖీలతోనే ముగిసిపోలేదు.పుంగనూరు అర్బన్ సీఐ సుబ్బరాయుడు కాలనీ వాసులతో నేరుగా ముచ్చటించి భద్రతపై భరోసా కల్పించారు. "మీ భద్రతే మా ప్రాధాన్యత మీ వీధిలో అపరిచితులు తచ్చాడుతున్నా,అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా వెనుకాడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వండి" అని కోరారు.ఇళ్లు అద్దెకు ఇచ్చే ముందు అద్దెదారుల వివరాలు ఆరా తీయాలని,వేసవి కాలంలో ఇంటి జాగ్రత్తలు తీసుకోవాలని,సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.ఈ ఆపరేషన్‌లో పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ తో పాటు ఎస్సైలు అన్సర్ బాషా, రమణ,చంద్రశేఖర్, రమేష్ తమ సిబ్బందితో కలిసి ప్రతి ప్రాంతాన్ని పర్యవేక్షించారు.సుమారు 50 మందికి పైగా సిబ్బంది ఏకకాలంలో రంగంలోకి దిగి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడటంలో ఎస్పీ మార్గనిర్దేశంలో అన్నమయ్య జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# అక్రమ లేఔట్ల కోటలు

# కూలుతాయా...?



**విజిలెన్స్ 'కొరడా' ఝుళిపిస్తుందా..!**

**లేక ప్రలోభాలకు గుర్రై తోకముడుస్తుందా..?**

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే విసిరిన సవాల్ కు న్యాయం జరిగేనా..?**

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** కావలి నడిబొడ్డున భూ దందాల 'వికెట్' పడబోతోందా? అక్రమార్కుల



అండదండలతో వెలసిన మాయా సామ్రాజ్యాలు కుప్పకూలడానికి సమయం ఆసన్నమైందా? గత ప్రభుత్వ హయాంలో యథేచ్ఛగా సాగిన భూ ఆక్రమణలు, అక్రమ లేఔట్లపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో జిల్లా రాజకీయాల్లో వేడి రాజుకుంది. ముఖ్యంగా సుకుమారెడ్డి, మహేంద్ర, గరుడ వంటి పేర్లతో వెలసిన లేఔట్ల చుట్టూ ఇప్పుడు ఉచ్చు బిగుస్తోంది.

**124 ఎకరాల ప్రభుత్వ భూమి.. ఆ 'పెద్దల' కబ్జాలోనేనా..?...** కావలి పరిసర ప్రాంతాల్లో దాదాపు 124 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందన్న ఆరోపణలు సామాన్య ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నాయి. విలువైన సర్కారు భూములను చెరబట్టి, వాటిని లేఔట్లుగా మార్చి కోట్లు గడించిన 'భూ బకాసురులు' వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశం. గతంలో అధికారపక్షం లో ఉన్నప్పుడు ప్రస్తుత ప్రతిపక్ష నేతలు విసిరిన సవాళ్లు గుర్తున్నాయా? నేటి కావలి



కూటమి ఎమ్మెల్యే తూతూ మంత్రంగా అనధి కార లేఔట్ లపై జరిపిన విచారణ లో దొల్లటనం కనపడిందని విమర్శ లేకపోలేదు.నాటి వైసిపి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఓ పత్రిక ముఖంగా 124 ఎకరాలు తను ఆక్రమణ చేసినట్లు సోషల్ మీడియాలో కొంతమంది ప్రచారం చేశారని తను ఆక్రమణ చేసిన ఒక్క సెంటు భూమున్న మొత్తం అనాధ ఆశ్రమానికి రాసిస్తానని విసిరిన సవాల్ కి కావలి మున్సిపాలిటీ లోని మున్సిపల్ అధికారి విచారణ చేపట్టి సుకుమార్ రెడ్డి మహేంద్ర గరుడ లేఔట్లు కబ్జాకి గురైందని చెప్తూ ఇచ్చిన పత్రిక ప్రకటన అందరికీ విధితమే...అప్పుడు అడిగిన ప్రశ్నలకు ఇప్పుడు అధికారంలో ఉండి సమాధానం వెతికే పనిలో అధికారులు పడ్డారు.

**విజిలెన్స్ విచారణ: నిజంగానే కొరడా ఝుళిపిస్తారా..?**

ఆత్మకూరు, కావలి, బోగోలు మరియు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో సుకుమారెడ్డి అండ్ కో సృష్టించిన అక్రమ లేఔట్లపై విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. అయితే, ప్రజల్లో ఒకటే అనుమానం..అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి అక్రమ కట్టడాలను కూల్చివేస్తారా?లేక గతంలో లాగే రాజకీయ ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తలొగ్గి 'తోకముడుస్తారా'? కూటమి ఎమ్మెల్యేలు తమ హామీకి కట్టుబడి బాధితులకు న్యాయం చేస్తారా..?

**నెల రోజుల గడువు.. భూ మాఫియా గుండెల్లో రైళ్లు..!** నెల రోజుల పాటు కావలిలో అక్రమ భూ దందాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అక్రమ లేఔట్లను తొలగించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. సుకుమారెడ్డి మహేంద్ర, గరుడ వంటి లేఔట్లలో ప్లాట్లు కొని మోసపోయిన సామాన్య ప్రజలకు ఈ విచారణ న్యాయం చేకూరుస్తుందా అనేది చూడాలి.ప్రభుత్వ భూమిని ఆక్రమించి కోట్లు సంపాదించిన వారు చట్టం నుండి తప్పించుకోకూడదనేదే సామాన్యుడి ఆకాంక్ష.కావలిలో సాగుతున్న ఈ భూ పోరాటం కేవలం విచారణకే పరిమితం కాకూడదు. రాజకీయ రంగు పూసి తప్పు చేసిన వారిని కాపాడే ప్రయత్నం జరిగితే, అది ప్రజాతీర్పును అవహేళన చేయడమే అవుతుంది. కూటమి ప్రభుత్వం మరియు విజిలెన్స్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం ఇది. చూద్దాం.. కావలి గడ్డపై న్యాయం గెలుస్తుందో, లేక భూ మాఫియా పంజా విసురుతుందో..!

# జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

**వేంపల్లె ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, సామాజిక విప్లవ జ్యోతి, సంఘ సేవకుడు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్



డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే 200 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం సమాజంలో అస్పృశ్యత, అంటరానితనం ఎక్కువగా ఉన్న రోజుల్లోనే అస్పృశ్యత నివారణ కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. స్త్రీలకు,అణగారిన వర్గాల వారికి విద్య ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్య వ్యాప్తికి,అణగారిన వర్గాల వారి ఉద్ధరణ కోసం పూలే కృషి చేశారు. భార్య సావిత్రిబాయి తో కలిసి పూణేలో తొలి మహిళా పాఠశాలను నెలకొల్పాడు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం,అనుసరణీయం,మార్గదర్శకం,స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,బండారు వెంకటేశు,నామా వినయ్,సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**కర్నూలు ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా



పార్లమెంట్ అధ్యక్షులు గుడిసె ఆది కిష్టమ్మ మరియు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే బిర్లా కాంపౌండ్ ఏరియా నందు ఆయన విగ్రహాలకు ప్రత్యేక పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని చేశారు.

## పూలే ఆశయాల సాధనలో...

# బీజేపీ కట్టుబడి ఉంది

**పత్తికొండ ఏప్రిల్ 11సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ పట్టణంలోని స్థానిక పబ్లిక్ రీడింగ్ రూమ్ ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా



నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్‌గా హాజరైన ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు మస్తాన్ బీ గారు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన పత్తికొండ అసెంబ్లీ కో–కన్వీనర్ గోవర్ధన్ నాయుడు గారు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే గారు సామాజిక సమానత్వం కోసం, విద్యా హక్కుల కోసం చేసిన కృషి దేశానికి ఆదర్శప్రాయమని తెలిపారు. పీడిత, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరూ పూలే గారి ఆలోచనలు, ఆశయాలను అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున. బిజెపి అధికార ప్రతినిధి బ్రహ్మయ్య. పత్తికొండ బిజెపి మండల అధ్యక్షుడు కరణం నరేష్. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు. ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నాయక్. ఒబిసి ప్రధాన కార్యదర్శి భగవాన్ రావు. కరణం చంద్రన్న మండల కార్యదర్శి. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సీసీ రంగన్న, నరసింహులు.గోపాలు. నారాయణ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోట సత్తెమ్మ తల్లి దేవస్థానం పాలకమండలి వ్యవహారం ఎప్పటికీ తేలుతుందో...?

**నిడదవోలు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** జిల్లాలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం పాలక మండలి ఏర్పాటు వివాదం కొన..సాగుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న నాటి నుండి దేవస్థానం ఆలయ పాలకమండలి పై పలువురు కన్నేసారని తెలుస్తుంది.ఇందుకు సంబంధించి పాలక మండలి చైర్మన్, సభ్యులుగా కొన్ని పేర్లు ప్రజా ప్రతినిధి సమక్షంలో సిఫార్సు చేశారని ప్రచారం జరిగింది.పార్టీలో సఖ్యత లేకపోవడంతో వారు కాదు.. వీరు.. వీరు.. కాదు.. వారు అనే ధోరణిలో స్థానిక ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు



వెలువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన పలు దేవాలయాలకు పాలక మండళ్లను ఏర్పాటు చేసినట్లుగానే దేవస్థానానికి కూడా పాలకమండలి ఏర్పాటవుతుందని అనుకున్నారు.ఏది ఏమైనా రాష్ట్రంలోని పలు ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు అవుతున్న కోట సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం పాలకమండలి నియామకం మాత్రం సుప్త వస్తలో ఉండడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో దీని ప్రభావం ఎంతవరకు ఉంటుందో వేచి చూడాలి.ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధుల మధ్య ఉన్న వర్గ విభేదాలే దేవస్థానం పాలకమండలి ఏర్పాటుపై తీవ్ర ప్రభావం చూపుతున్న ప్రసారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 12 ఏప్రిల్, 2026

# సామాజిక విప్లవ జ్యోతి... జ్యోతిరావు పూలే

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

**కడప ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి స్పష్టం చేశారు.శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి పూలే పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో విజయ జ్యోతి మాట్లాడుతూ నాటి సమాజ కట్టుబాట్లకు తగినట్లుగా 13 ఏళ్లకే పూలేకు 9 ఏళ్ల సావిత్రిబాయి తో పెళ్లయింది అన్నారు. పూలు సాగు చేసి అమ్మే వ్యాపారం చేస్తున్నందున వారి ఇంటి పేరు పూలేగా స్థిరపడిందన్నారు. ఓసారి స్నేహితుడు ఇంట పెళ్ళికి వెళ్ళినప్పుడు కులం పేరుతో జరిగిన అవమానం జ్యోతిరావు జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. సంఘసంస్కర్తను, రచయితను చేసిందన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ పోరాడారాయన.అణగారిన వర్గాల అభ్యున్నతికి సత్యశోధక్ సమాజం నెలకొల్పారన్నారు.వితంతు పునర్వివాహాలను సమర్థించడంతోపాటు అనాధల కోసం ఆశ్రమాలను స్థాపించారు. గులాంగిరి తృతీయ రత్న వంటి పూలే రచనలు బహుళ పాశ్చర్యం పొందై అన్నారు.పక్షవాతం వచ్చి శరీరం ఒక పక్క పని చేయకపోయినా ఎడమచేత్తో తన చివరి పుస్తకం "సార్వజనిక సత్య ధర్మ" ను పట్టుదలతో పూర్తి చేసి 63 ఏళ్లకే తుది శ్వాస విడిచారు జ్యోతిబా. ఆయన కృషికి గుర్తింపుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ గురుకుల పాఠశాలలకు మహాత్మ జ్యోతిబా పూలే పేరు పెట్టడం విశేషం. నా ముగ్గురు గురువుల్లో ఒకరిగా పూలేను పేర్కొన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్. ధనుంజయకీర్ మహాత్మ జ్యోతిబాపూలే మన సాంఘిక విప్లవ పితామహుడు అనే పేరుతో ఆయన జీవిత చరిత్ర రచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కడప అసెంబ్లీ కో–ఆర్డినేటర్ బండి జకరయ్య,ఏ.ఐ.సీ.సీ. కో–ఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూరతోటి విజయ్ కుమార్, సుశీల్ కుమార్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మైనుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ చైర్మెన్ కోటపాటి లక్ష్మయ్య, దాసరి శ్రీనివాసులు, మహమ్మద్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాన్ భాష, రఫీఖ్ ఖాన్, రఫీఖ్ ఖాన్ (ఎన్.ఆర్.ఐ) కమాల్ భాష, జహూర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పట్టని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### రైతు సమస్యల పరిష్కార దిశగా పోరాటాలకు సిద్ధం కావాలి

**కడప ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** దేశానికి వెన్నుముక రైతు అని ప్రతి ప్రభుత్వాలు చెప్పడమే గాని రైతుల సమస్యల పరిష్కరించే ప్రభుత్వం ఒకటి రావడం లేదని రైతుల



సమస్యల పరిష్కార దిశగా పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రైతు సంఘం పతకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11 న లక్నోలో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జమీందారీ ,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి మరియు భూ సంస్కరణల కోసం స్థాపించబడిన భారతదేశపు ప్రముఖ రైతు సంస్థ. స్వామి సహజానంద్ సరస్వతి జాతీయ అధ్యక్షులుగా ఎన్.జి. రంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నాయకత్వంలో వలస మరియు భూస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేయడమే లక్ష్యంగా ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం రైతుల సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు నిర్వహించిన సంఘం రైతు సంఘం అని వారు కొనియాడారు. కానీ నేడు దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి పాలకులు రైతుల ను నట్టేట ముంచుతున్నారని పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని రైతులకు అందించాల్సినటువంటి ఎరువులు సకాలంలో అందించక పండించే పంటలు అకాల వర్షాలతో దెబ్బ తిన్న రైతులను ఆదుకోవాలని ఆలోచన ఈ ప్రభుత్వాలకు లేకుండా పోయిందని. మొక్కుబడి గా రైతుల పెట్టిన పెట్టుబడులకు కనీసం కూడా నష్టపోయిన రైతులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి రీ సర్వే పేరుతో చేస్తున్న సర్వేలో రైతుల పాలిట శాపాలుగా మారాయిని వారన్నారు. 50 సంవత్సరాల దాటిన రైతులకు 10,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులలో జరుగుతున్నటువంటి బ్రోకర్ల దెబ్బకు రైతులు కుదేలవుతున్నారని అధికారులు పట్టినట్టు వివరిస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రైతులు కాపాడుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు రైతు సంఘం రాయచోటి అధ్యక్షులు హరినాధ నాయుడు కార్యదర్శి అంజాద్ అలీ ఖాన్, షబ్బీర్ భాష, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మహబూబాబాద్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:**జిల్లా లోని బయ్యారం మండలం నర్సా తండా గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్స తండలో



ప్రధానోపాధ్యాయులు భావ్ సింగ్ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త , సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలకు ఉద్యమకారుల త్యాగాలను తెలియజేస్తూ వారి పోరాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, అంగన్వాడీ టీచర్ సుమిత్ర మరియు విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే– కాకాణి

**నెల్లూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** భారతదేశ సామాజిక విప్లవకారుడు,అణగారిన వర్గాల విద్యా ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంశీ, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనన నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు"డా"కాకాణి గోవర్ధన్ రెడ్డి ."విద్య లేకపోతే మతి పోతుంది.. మతి లేకపోతే నీతి పోతుంది.. నీతి లేకపోతే అభివృద్ధి ఆగిపోతుంది." మహాత్మ జ్యోతిరావు పూలే చెప్పిన గొప్పమాటలు మన అందరికీ తేలిసిందే. మహాత్మ జ్యోతిరావు పూలే, నాటి సమాజంలో నెలకొన్న కుల వివక్షను, అంటరానితనాన్ని రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేశారు.కేవలం మాటలతో సరిపెట్టకుండా, ఆచరణలో చూపిన మహనీయుడు మహాత్మ మహాత్మ జ్యోతిరావు పూలే.మహిళలకు విద్య అందని ఆ రోజుల్లో, తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన





మహోన్నత నేత.మహాత్మ జ్యోతిరావు పూలే 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలో సమానత్వం కోసం, పీడిత ప్రజల హక్కుల కోసం 1873లో 'సత్యశోధక్ సమాజ్' (సత్య అన్వేషకుల మండలి)ను మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించారు.మహాత్మ జ్యోతిరావు పూలే కేవలం కుల వివక్షపైనే కాకుండా, రైతుల కష్టాలపై, వారిపై జరుగుతున్న దోపిడీపై 'గులాంగిరి', 'రైతు బిడ్డ' వంటి గ్రంథాల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు.అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించిన పూలేను 1888లో ప్రజలు 'మహాత్మా' అని బిరుదుతో సత్కరించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సైతం మహాత్మ పూలేను తన గురువుగా భావించడం విశేషం.నేటి విద్యా విధానంలో మార్పులు, మహిళా సాధికారత వెనుక మహాత్ముడు పూలే వేసిన పునాదులు ఎంతో ఉన్నాయి.భారతదేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుడి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అర్పించరు.

# మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**డోన్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పట్టణంలోని డిగ్రీ కాలేజ్ వెనుకాల జనసేన నాయకులు మైకేల్ నూతనంగా ఏర్పాటు చేసిన మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను డోన్ ఎమ్మెల్యే కోట్ల



జయసూర్య ప్రకాష్ రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేద తీరటానికి ఎంతో ఆహ్లాదకరంగా పట్టణంలో మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయడం శుభ పరిమాణం అని ఇక్కడికి వచ్చే వారికోసం ఏర్పాటు చేసిన పలు రకాల ఆటవిడుపులు ఎంతో బాగున్నాయని ప్రజలంతా తమ కుటుంబ సభ్యులతో ఇక్కడకు వచ్చి ఆనందంతో సేద తీరాలని తెలిపారు.డోన్ పట్టణ అధ్యక్షుడు టీ.యి.రాఘవేంద్ర గౌడ్,జనసేన పార్టీ నాయకులు ఆలా మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఊరికి చివర ఎంతో ఆహ్లాదకరంగా మైకెల్ స్విమ్మింగ్ పూల్ ను పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించడం యజమాని మైకెల్ ను అభినందిస్తున్నామని అసలైన కేమంటే ఇక్కడ ఏర్పాటుచేసిన స్విమ్మింగ్ పూల్ లో పాల్గొని చెస్ ఆటలు ఆడటం వల్ల పిల్లల మైండ్ ఎంతో డెవలప్ అయ్యి చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని మన ఎమ్మెల్యే కూడా ఇలాంటివి ప్రోత్సహించాలని ఎన్నోసార్లు చెబుతుంటారని అందులో భాగంగా ఇక్కడ దగ్గర్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాకింగ్ ఏర్పాటు చేస్తున్నారాని ప్రభుత్వం కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తుందని అదే దృష్టితో జనసేన నాయకుడు మైఖేల్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకొని యువతకు మంచి మార్గదర్శకాలను అందించే ప్రోత్సహిస్తుంటాడని పట్టణంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తుంటాడాని యువత కూడా ఇలాంటివి ఉపయోగించుకోవడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని ఎంతోమంది చెడు అలవాట్లకు ఆకర్షితులై గంజాయి, ఇతర దురాలవాట్లకు దగ్గరే తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారి వల్ల దేశానికి,వారి కుటుంబాలకు ఎటువంటి ఉపయోగం ఉండదని ఖాళీ టైంలో ఇలాంటి స్విమ్మింగ్ పూల్ కు వచ్చి రిలాక్స్ కావాలని యువతకు పిలుపునిచ్చారు.స్విమ్మింగ్ పూల్ యజమాని మైకెల్ మాట్లాడుతూ ఈరోజు మేము ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈత నేర్చుకోవడానికి అని చాలామంది వాగులు వంకల్లోకి వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి సమీపాన స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈత నేర్చుకోవాలనుకునే వాళ్లకు నేర్పించడానికి ట్రైనింగ్ మాస్టర్లు ఉన్నారని మా స్విమ్మింగ్ పూల్ యొక్క ప్రత్యేకత ఏమనగా ఇక్కడకు వచ్చే వారికోసం ఆహ్లాదకరమైన గేమ్ జోన్లను,టాకింగ్ పక్షులను,రకరకాల ఫుడ్ ఐటమ్స్ లు అనుకూలమైన ధరలకు ఏర్పాటు చేయడం జరిగిందని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడానికి, వినోదాలకు అనుకూలమైన ధరలకు స్విమ్మింగ్ పూల్ ఇవ్వడం జరుగుతుందని స్విమ్మింగ్ పూల్ లోని ప్రత్యేకతను గూర్చి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ,ఓం ప్రకాష్,రమణ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుబ్బారావు

**కొవ్వూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** కొవ్వూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది నూతి వెంకట సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకుడు, న్యాయవాది వల్లభ శెట్టి సురేష్ తెలిపారు. కొవ్వూరు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా పి. విజయలక్ష్మి, జనరల్ సెక్రెటరీగా పీవీపీ లక్ష్మి, జాయింట్ సెక్రెటరీగా ఎస్, శ్రీనివాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వీఆర్ వీ ప్రసాద్ ఎన్నికైనట్లు సురేష్ తెలిపారు.



# గంజాయిగుట్టురట్టు నలుగురు... ముఠా సభ్యుల అరెస్ట్..!

### లక్ష విలువైన గంజాయి స్వాధీనం.. అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి వెల్లడి

**మదనపల్లి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గంజాయి సరఫరా చేస్తున్న ముఠా గుట్టును తాలూకా పోలీసులు రట్టు చేశారు.ఉల్లిపాయల లోడ్ కింద భారీ ఎత్తున గంజాయిని తరలిస్తున్న పాత కేసులో పరారీలో ఉన్న నలుగురు ముద్దాయిలను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి రూపాయలు 1,00,000 విలువైన 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు,జిల్లా ఎస్పీధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు,జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు,అదనపు ఎస్పీ వెంకటాద్రి (మదనపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి) పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా సీఐ కళా వెంకటరమణ తన సిబ్బందితో కలిసి శనివారం ఉదయం బసినికొండ పంచాయతీ పరిధిలోని కనుమలో గంగమ్మ గుడి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పుంగనూరు వైపు నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు దిగి, అనుమానాస్పదంగా నల్లటి కవర్లతో పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు పురుషులు,ఇద్దరు మహిళలను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.పాత కేసులో పరారీలో ఉన్న నిందితులు మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్‌లో గతంలో నమోదైన 179 కేజీల గంజాయి స్మగ్లింగ్ కేసు (క్రైం నెంబర్ 49/2026) లో వీరంతా పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.పట్టుబడిన వారిలో శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలానికి చెందిన మల్లెల మహేష్,మల్లెల అమరావతితో పాటు, పుంగనూరు పట్టణానికి చెందిన మల్లెల రాజమ్మ, మల్లెల చంటి ఉన్నారు.నిందితుల నుంచి 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, వారిని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో ప్రధానంగా గంజాయి విక్రయించిన మరో నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేసినట్లు అదనపు ఎస్పీ తెలిపారు.యువత భవిష్యత్తును చిదిమేస్తే కఠిన చర్యలు తప్పవని,ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. "జిల్లాలో గంజాయి సాగు,రవాణా,విక్రయాల మీద ఉక్కుపాదం మోపుతున్నాం.ముఖ్యంగా యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచామని,గంజాయి విక్రేతలపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తాం" అని హెచ్చరించారు. జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



# మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కి ఘన సన్మానం

### ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్. గోవింద్ నాయక్ బాధ్యతలు స్వీకారం

### పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని నాయకుల హామీ

**గుంతకల్లు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పట్టణంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్న సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలోని వైవీర్ క్యాంప్ కార్యాలయం ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కిక్కిరిసి పోయింది. వైస్సార్సీపీ ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన ఎన్. గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామిరెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి లను గజమాలతో అలంకరించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్. గోవింద్ నాయక్ మాట్లాడుతూ....తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి పదవిని అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టి వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే వారికి ఎప్పటికప్పుడు గుర్తింపు లభిస్తుందని



అన్నారు. ఎన్. గోవింద్ నాయక్‌కు వచ్చిన పదవి ఆయన కృషికి నిదర్శనమని అభినందించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి మాట్లాడుతూ... వైస్సార్సీపీ బలానికి ప్రధాన కారణం కార్యకర్తలేనని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. నాయకత్వం ఇచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు, యువత రాజకీయాల్లో ముందుకు రావాలని ఆమె సూచించారు.అనంతరం ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. గోవింద్ నాయక్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పట్టణ, మండల నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇంచార్జ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సిపిఐ కార్యాలయ నిర్మాణానికి 10,000

# ఆర్థిక సహాయం అందజేత

**దేవనకొండ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** సిపిఐ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి పూర్వపు జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప పదివేల రూపాయలు విరాళం అందజేయడం



జరిగినది. మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిపిఐ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి పూర్వపు సిపిఐ జిల్లా కార్యదర్శి భీమ లింగప్ప తన వంతు ఆర్థిక సహాయంగా శనివారం పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి నరసరావు తెలిపారు.

### ఏపీసీసీ పదవికి షర్మిల

# రాజీనామా చేయాలి

**జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి**

**చక్రాయపేట ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** ఏపీసీసీ పదవికి షర్మిల రాజీనామా చేసి తెలంగాణ కు వెళ్లి పోవాలని చక్రాయపేట జడ్పిటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి



ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని విమర్శించడానికేనా నీకు ఏపిసిసి పదవి ఇచ్చింది అని మండి పడ్డారు. పదేపదే జగన్ మోహన్ రెడ్డి ని, అవినాష్ రెడ్డి ని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించడం తగదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ పైన, ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల పైన పోరాటం చేయాలి కానీ నీవు కేవలం నీ స్వార్థం కోసం, ఆస్తి కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. నీలాంటి వారంతా ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా అన్నిటిని తట్టుకొని జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని అన్నారు. అవినాష్ రెడ్డి అంటే జిల్లా ప్రజలకు, రైతులకు ఒక ధైర్యం, ఒక భరోసా అని అన్నారు. నువ్వు జిల్లా అంత తిరిగి ఆయన పై బురద చల్లే ప్రయత్నం చేసిన, ఆయన ప్రతిష్ట దిగజార్చాలనే ప్రయత్నం చేసినా, ప్రజలు అవినాష్ రెడ్డి ని ఎంపీ గా పట్టం కట్టారని అన్నారు. జగన్ మావిగన్ ఆలోచనను అయిదున్నర కోట్ల మంది ప్రజలు హర్షిస్తుంటే షర్మిలమ్మ జోక్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ చెల్లివి, వైయస్సార్ కూతురువి కాబట్టే నీకు ప్రజలు గౌరవం ఇస్తున్నారని, ఇకమీదట జగన్ మోహన్ రెడ్డి మీద అవినాష్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేస్తే ప్రజలు సహించే పరిస్థితిలో లేరన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎంతో మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, నీవు తెలంగాణ నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్ లో పీసీసీ పదవి పొందడంపై కొంతమంది ఆంధ్రప్రదేశ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. నీవు తక్షణమే ఏపిసిసి పదవికి రాజీనామా చేసి తెలంగాణ కు వెళ్లి పోవాలని అన్నారు. లేకుంటే ఇటు ఏపీ లోను , అటు తెలంగాణ లోను కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# రోడ్డుమీద గోడ ఖాయం...

**రోడ్డు పక్కన గెడ్డ మాయం..!**

**పార్వతీపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** అంతర్రాష్ట్ర రోడ్డుమీద విచిత్రంగా గోడ ఖాయమని రోడ్డు పక్కన ఉన్న గెడ్డ మాయమని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు.





శనివారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఓ బి సి చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, యువజన నాయకులు గొర్లి ధనుంజయ, ఏవో గంట మోహన్ రావు, రిటైర్డ్ టీచర్ బొత్స సత్యం నాయుడు తదితరులు పార్వతీపురం వైకేయం కాలనీ సమీపంలో ఉన్న అఫీషియల్ కాలనీ వద్ద అంతర్రాష్ట్ర ఒడిస్సా రహదారిపై ప్రమాదకరంగా ఉన్న శిథిలావస్థకు చేరిన ఖానాను, చిత్రంగా రోడ్డుపై నిర్మించిన గోడను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి, కూటమి పాలనలో ఈ సమస్య ప్రజలను వెక్కిరిస్తోందన్నారు. వైసీపీ పాలనలో సమస్య పరిష్కారం కాలేదని ఎన్నికల్లో గెలిస్తే దాన్ని పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన కూటమి నాయకులు మాటలు నీటిలో మూటలు అయ్యాయని ఆరోపించారు. రోడ్డుమీద గోడ మాత్రం అలానే ఉందన్నారు. బెలగాం నుండి ఆఫీసియల్ కాలనీ మీదుగా ప్రవహించే గడ్డ మాత్రం మాయమైంది అన్నారు. గడ్డపై పక్కా భవనాలు నిర్మాణం జరుగుతున్నాయి అన్నారు. అయినా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. గెడ్డ మాయం కావడం వలన వర్షాలు పడితే కాలనీ ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. శిధిలమైన ఖానా దానిపై గోడ ఉన్న ఆ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అయినా పాలకుల్లో అధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. ఇదిలా ఉండగా బెలగాం నుండి వైకెఎం కాలనీ వరకు రోడ్డు రద్దీగా మారిందన్నారు. దీనిపై సెంటర్ డివైడర్లు లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. పలువురు మృత్యువాత పడగా మరి కొంతమంది అంగవైకల్యానికి గురవుతున్నారన్నారు . కాబట్టి తక్షణమే ఆ రోడ్డులో సెంటర్ డివైడర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నారు. పార్వతీపురం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. జిల్లాలో ఉన్న అధికారులు, పాలకులు ఇదే రహదారిలో నిత్యం ప్రయాణిస్తున్న సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. ఇటీవల వైకె ఎం కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కబ్జాలు కూడా పెరిగాయి అన్నారు.

## గోరంట్ల లో పోషన్ పక్వాడ మూడవ రోజు కార్యక్రమాలు

**గోరంట్ల ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశానుసారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి



గోరంట్ల పట్టణం లోని గోరంట్ల 5 అంగన్వాడి కేంద్రం లో ఇమ్యూనిజేషన్ సందర్భంగా తల్లులకు 0-2 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధిపై అవగాహన కల్పించారు. అలాగే గర్భవతులు బాలింతల ఇళ్లకు వెళ్ళి గృహ సందర్శనలు చేసి వారికి కౌన్సిలింగ్ చేశారు. ఈ సమావేశం లో అంగన్వాడి టీచర్లు నాగమణి , ఆయేషా బాను, లక్ష్మి నరసమ్మ, ఏఎన్ఎంలు భ్రమరాంబిక, శ్యామల ,ఆశాలు పాల్గొన్నారు .మండలం లోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు 0-2 సంవత్సరాల పిల్లల గృహాలు ఎన్నుకొని గృహ సందర్శనలు చేసి ఈరోజు అంశం అయిన 0-2 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి కొరకు తల్లులకు అవగాహన కల్పించారు.

# జిజిహెచ్‌లో 'విశ్రామ్ సదన్' నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి సమీక్ష

**కర్నూలు ఏప్రిల్11సూర్య న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగుల సహాయకుల వసతి సౌకర్యార్థం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (సి ఎస్ ఆర్) నిధులతో నిర్మించడానికి తలపెట్టిన 'విశ్రామ్ సదన్' ప్రాజెక్టుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పవర్ గ్రిడ్ మరియు ప్రతినిధులతో ఈరోజు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత నవంబర్ 25న ప్రాథమిక చర్చలు జరిగిన నేపథ్యంలో, నేడు పనుల పురోగతి మరియు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్రామ్ సదన్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ మరియు డిజైన్లు సిద్ధమయ్యాయని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో అవసరమైన గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి, శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 14.6



కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ 150 పడకల భవనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ 18 నెలల కాలపరిమితిలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎన్. బి . సీసీ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోగి అటెండెంట్లకు ఆసుపత్రి ప్రాంగణంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ విశ్రామ్ సదన్‌ను కేవలం రోగుల సహాయకుల కోసం మాత్రమే కేటాయించడం జరుగుతుందని, 150 పడకల సామర్థ్యంతో ఉండే ఈ భవనం రోగుల సహాయకులకు అనుకూలంగా ఉండే లాగున మరియు అత్యంత పరిశుభ్రంగా నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. భవనం పూర్తయిన తర్వాత వసతి పొందే అటెండెంట్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకునేలా పారదర్శకమైన విధానాన్ని అమలు చేస్తామని, భద్రత మరియు పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే పేద రోగుల సహాయకులకు ఆసుపత్రి ఆవరణలో సురక్షితమైన నీడ కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి

# పూలే ఆశయాలే మార్గదర్శి

**జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్**

**వేంపల్లె ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** భారతమాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయ సామాజిక సంస్కర్త



మహాత్మా జ్యోతిరావు పూలే అని జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ కొనియాడారు. స్థానిక పట్టణం లోని ఆయన కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం పూలే అని కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని పూలే చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నారాయణ, కృష్ణ మోహన్, గంగన్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.

### మొట్టమొదటి సామాజిక విప్లవ పితామహుడు

# మహాత్మ జ్యోతిరావు పూలే

**బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే:రాయలసీమ శకుంతల**

**కర్నూలు ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని రాయలసీమ మహిళ సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ



సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆర్ ఐ సి సి మెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు. శనివారం జ్యోతి రావు పూలే199 వ జయంతి వేడుకలను స్థానిక అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నిరాశ్రయుల మధ్య ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని విద్య, వివక్ష,పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె గారు వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని కనుక సమాజంలో నిమ్న జాతులు,స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమశీలో వసతి గృహ సంరక్షకురాలు నిరాశ్రయులు పాల్గొన్నారు.

### ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే

# 200వ జయంతి వేడుకలు

**సామాజిక సమానత్వానికి పూలే చూపిన మార్గం స్ఫూర్తిదాయకం**

**పాణ్యం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా శనివారం



తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్య ద్వారా సామాజిక మార్పు సాధ్యమని ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శనం అయిందన్నారు మహిళా విద్యా సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రంగ రమేష్,మాజీ ఉపసర్పంచ్ రమణమూర్తి,ఖాదర్ బాషా,మాజీ ఎంపిటిసి వెంకటరమణ,మోహన్, టైలర్ శేషు,బాలు,శేషు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

### నంద్యాల జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన

# డోన్ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున

**గ్రీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో గ్రీన్ నంద్యాల జిల్లా లక్ష్యం కోసం కృషి చేస్తా**

**డోన్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** గ్రీన్ ఆంధ్రప్రదేశ్ లక్షసాధనలో భాగంగా గ్రీన్ నంద్యాల జిల్లా కొరకు కృషి చేస్తానని నంద్యాల జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ గా ఎన్నికైన డోన్



బిజెపి యువ నాయకుడు కొట్టే మల్లికార్జున తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఎంపిక అయిన చైర్మన్లు, స్టేట్ బోర్డర్ల తో ముఖ్య సమావేశాన్ని నిర్వహించినట్లు ఆ సమావేశంలో డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకుడు అయిన నన్ను నంద్యాల జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా నేషనల్ వైస్ చైర్మన్ ఉదయానందన్ కుల శ్రేష్ట,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జమత్ రాయ్,ఏపీ చైర్మన్ అంబటి నవ కుమార్ ఇతర నేషనల్ బోర్డు, స్టేట్ బోర్డు సభ్యులు ఆయనకు ప్రశంసా పత్రం అందచేసి,అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించినట్లు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ నంద్యాల జిల్లా చైర్మన్ గా ఎంపిక అవ్వడం నా జీవితంలో ఒక మధుర ఘట్టం అని ఈ అవకాశాన్ని నాకు కల్పించిన బిజెపి పెద్దలు ఎమ్మెల్సీ సోము వీర్రాజు కు,నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఏపీ చైర్మన్ అంబటి నవ కుమార్ కు,నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయి పెద్దలు అందరికీ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ, పర్యావరణము, అటవీ శాఖ ,నీటి వనరులు,గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో నీటి సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నంద్యాల జిల్లా ప్రభుత్వ అధికారులతో కలిసి సక్రమంగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే విధంగా మొక్కలను పెంచుతూ,యువతను భాగస్వామ్యం చేస్తూ గ్రీన్ మిషన్ లో భాగంగా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా గ్రీన్ నంద్యాల జిల్లా కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

### మరణానంతరం ప్రభుత్వ వైద్య కళాశాలకు

# దేహాలను అందించే బృహత్తర కార్యక్రమం

**కృష్ణా ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మానవతా హనుమాన్ జంక్షన్ ద్వారా ఆరుగురు మరణానంతరము దేహాలను అందించే ధ్రువపత్రాలను అందించే కార్యక్రమము శుక్రవారం హనుమాన్ జంక్షన్ మానవతా కార్యాలయంలో నిర్వహించారు. వీరిలో బొర్రా కొండలరావు రాజ్యలక్ష్మి దంపతులు, వడ్డీ రాజేశ్వరరావు రాధా లక్ష్మీ దంపతులు, కూరెళ్ల సుబ్బాచారి,పగడాల రామకృష్ణ ఉయ్యూరు వారు మరణానంతరము తమ దేహాలను ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు అందించే ధ్రువపత్రాలను ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల అనాటమీ ప్రధాన ఆచార్యులు డాక్టర్ శ్యామల కి అందించారు ఈ కార్యక్రమం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది డాక్టర్ శ్యామల







మాట్లాడుతూ మానవతా అందించే సేవలు అపూర్వమని వైద్య విద్యార్థులకు మరణానంతరం అందించే మృతదేహాలతో ప్రాక్టికల్స్ నేర్చుకుని మంచి డాక్టర్లుగా తయారు చేయుటకు మరియు మృతదేహాలను గౌరవముగా చూసి జాగ్రత్త పరుస్తామని తెలిపారు వైద్య కళాశాలలో మృతదేహాలను పరిరక్షించే రామారావు మృతదేహాలను పరిరక్షించే విధానాన్ని పవిత్రముగా చూసే విధానాన్ని వివరించారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి జె వి వి సత్యనారాయణ మానవతా హనుమాన్ జంక్షన్ కార్యదర్శి పాబోలు గణేష్ బాబు, ఏలూరు రీజనల్ సెక్రటరీ రత్నాకర్ రావు, ఆడిట్ కమిటీ చైర్మన్ కృష్ణారావు, డైరెక్టర్లు వేగిరెడ్డి సూర్యనారాయణ, సుబ్బారావు, పి వి చలం , కొట్నాని రామచంద్రరావు, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు, ధ్రువపత్రాలు అందించిన ఆరుగురిని మానవతా హనుమాన్ జంక్షన్ వారు అభినందించారు.

సూర్య జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 12 ఏప్రిల్, 2026

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు
# కృషి చేయాలి : ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



శనివారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మహిళల అభివృద్ధికి, విద్యకు పూలే చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టూ మెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారావు చౌదరి, కంఠమని రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్, దాయాన రామకృష్ణ, సూరపని చిన్ని, అర్జిలీరామకృష్ణ, బేతిన నారాయణ, భావన రత్నకుమారి, జొన్న బాలకృష్ణ,ఉప్పులూరు చిరంజీవి,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణుక చౌదరి పర్యటనను...
# జయప్రదం చేయండి

**మణుగూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఈ నెల 13న భద్రాచలం, మణుగూరు



పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో కలిసిన ఐదు గ్రామ పంచాయితీలను తెలంగాణ లో విలీనం చేయాలని, ప్రజా సమస్యలపై తన గొంతుక వినిపించేందుకు విచ్చేయుచున్న ఖమ్మం ముద్దు బిడ్డ మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఎంపీ బలరాం నాయక్ పర్యటనను విజయవంతం చేయాలని గురిజాల గోపి కోరారు.

## న్యాక్ నాణ్యత ప్రమాణాలు గుర్తింపు
# అవగాహన సదస్సు

**కుప్పం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సర్ సివి రామన్ ఆడిటోరియంలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాల గుర్తింపు




సంస్కరణలు అనే అంశంపై వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహించారు. గాంధీ గ్రామ్ గ్రామీణ సంస్థ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) నుండి ఎమిరేట్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జి సేతురామన్ రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్నారు. ఆయన న్యాక్ యొక్క బైనరీ అక్రిడిటేషన్ విధానం నాణ్యత ప్రమాణాల గుర్తింపు ప్రక్రియలో జరిగిన సంస్కరణలపై విశదంగా వివరించారు. బి సి ఎన్ విద్యా సంస్థల చైర్మన్ బిసి నాగరాజు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా సంస్థ నాణ్యతను మెరుగుపరచడం నవీకరించిన న్యాక్ మార్గదర్శకాలతో అనుసంధానం సాధించడానికి విలువైన మార్గ నిర్దేశం లభించిందన్నారు. అలాగే పాల్గొన్న వారందరికీ చురుకైన భాగస్వామ్యం సంస్థ యొక్క విద్యా ప్రతిష్ట నిరంతర నాణ్యత అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఆర్ అండ్ డి డైరెక్టర్, విభాగాధిపతులు ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే
# జయంతి నిర్వహణ

**గోరంట్ల ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలం లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికిచేసినసేవలుచిరస్మరణీయమని కొనియాడారు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం లో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే ఆశయాలే మార్గం

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ**

**దేవనకొండ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ పార్టీ



కార్యాలయంలో పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థ వ్యతిరేక పోరాటం, మహిళా సాధికారత కోసం పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన దారిలోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు విజయభాస్కర్ గౌడ్, ఉచ్చిరప్ప, అలరుదిన్నె మల్లయ్య, రామారావు, మల్లికార్జున గౌడ్, కాకర్ల శాంతికుమార్, బోయ రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినియోగదారుడి అమాయకత్వాన్ని బలహీనతగా భావించవద్దు

**ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాస్**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలోనిప్రజల్లో వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించడంతోపాటు బాధితులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభించినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య క్యాపో్ వైస్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి శుక్రవారం కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల చట్టం సామాన్యుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. చట్టంపై అవగాహన ఉంటే చిన్న వినియోగదారుడు సైతం పెద్ద కంపెనీలపై న్యాయం సాధించగలరని తెలిపారు. ఈ సేవ కేంద్రం ద్వారా ప్రజలకు ఫిర్యాదుల దాఖలు న్యాయ సలహాలు కోర్టు సహాయం అందించటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు వ్యాపార వర్గాలు లాభం కోసం మోసం చేయకుండా నిజాయి తీతో వ్యవహరించాలని సూచించారు. వినియోగదారుడు చైతన్యవంతుడైతే సమాజం మోసరహితమవుతుందని



పేర్కొన్నారు. కర్లపాటి ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అధిక ధరలు నాసిరకం వస్తువులు బిల్లు ఇవ్వకపోవడం ఆన్లైన్ మోసాలు సేవల లోపాలు వంటి సమస్యలతో వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు వినియోగదారులు మౌనంగా ఉండకుండా ఈ సేవా కేంద్రాన్ని వినియోగించుకొని తమ హక్కులను రక్షించుకోవాలని సూచించారు. వినియోగదారుడి హక్కు అంటే కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే కాదని అది ప్రతి కుటుంబ ఆర్థిక రక్షణ అని పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుడు కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవడం నాణ్యత పరిశీలించటం మోసం జరిగితే వెంటనే ఫిర్యాదు చేయటం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాపారులు వినియోగదారుల విశ్వాసాన్ని కాపాడే విధంగా నాణ్యతతో కూడిన సేవలు అందించాలని ప్రభుత్వ యంత్రాంగం మార్కెట్ పై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని మీడియా ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు రాయపూడి వెంకటేశ్వరరావు, సిహెచ్ కోటేశ్వరరావు, సిహెచ్ నరసింహారావు వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు వినియోగదారుల హక్కుల కార్యకర్తలు ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరుకు తీరనున్న
# డ్రైనేజ్ కష్టాలు

**రూ.23 లక్షలతో మూడు కల్వర్టులు**

**కోనసీమ/ఆలమూరు ఏప్రిల్ 11సూర్య న్యూస్:** మండల కేంద్రమైన ఆలమూరు గ్రామాన్ని ఎన్నో ఏళ్లగా వెంటాడుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.23 లక్షలతో మూడు



కల్వర్టులు నిర్మిస్తున్నారు. జొన్నాడ-మండపేట ఆర్ అండ్ బి ప్రధాన రోడ్ లో ఉన్న మూడు కల్వర్టులను సుమారు అయిదు దశాబ్దాల క్రితం నిర్మించారు. అవి చిన్నవి కావడంతో గ్రామంలో మురుగునీరు బయటకు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు,కూటమి నాయకులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆర్ అండ్ బి మంత్రితో చర్చించి ఈ నిధులను మంజూరు చేయించారు. తూరలతో ఈ కల్వర్టులను నిర్మిస్తున్నారు. రాకపోకలకు అంతరాయం లేకుండా రాత్రి సమయాల్లో పనులు చేపడుతున్నారు. ఇప్పటికే సిద్ధార్థ స్కూల్ రోడ్(వినాయకుని ఆలయం సమీపంలో) కల్వర్టుకు సంబంధించి తూరలు ఏర్పాటు చేశారు. అలాగే బస్టాండ్ ఇవతల మలుపులో మరో కల్వర్టు నిర్మిస్తారు. ఇంకొకటి ప్రభుత్వ ఆసుపత్రి దాటిన తర్వాత ఉండే మలుపులో నిర్మించనున్నారు. వీటి నిర్మాణం పూర్తయితే ఆలమూరులో అనేక డ్రైనేజీల నుంచి వచ్చే మురికినీరు స్తంభించకుండా బయటికి వెళ్లే అవకాశం ఉంటుంది. వీటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఆ గ్రామస్తులు,కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## అక్షర యోధుడు - సామాజిక విప్లవ మార్పులో సూర్యుడు
# మహాత్మా జ్యోతిరావు పూలే

**ఆలూరులో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు (రూరల్ )ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** సామాజిక న్యాయం కోసం అంచలంచలుగా పోరాడి అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి గా మరియు అక్షర యోధుడిగా సామాజిక విప్లవ మార్పులో సూర్యుడిగా ఎదిగిన మహిళా విద్య హక్కు కల్పించిన ప్రథమ యోధుడిగా మహాత్మ జ్యోతిబాపూలే ఎదిగారని అలాంటి వ్యక్తి ఆశయాల కోసం అహర్నిశలు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లు అన్నారు. ఈ సందర్భంగా తన స్వగృహం వద్ద కూట మి నాయకులు కార్యకర్తలతో కలిసి మహాత్మ జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని అలాంటి మూఢనమ్మకాలను నిర్మూలించటం కోసం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువుతూనే సమూల మార్పులు సాధ్యమని సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని




అన్నారు. వితంతువులకు ఆశ్రయం కల్పించటం సంఘసంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ విద్యతో సమాధానం చూపాలని కోరిన ఏకైక యోధులని అన్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా మహిళలకు విద్య చెప్పటం, ఆనాటి కాలంలోనే మూఢనమ్మకాలను దూరం చేస్తూ, ప్రజలలో చైతన్యం తీసుకురావటం, మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు కూడా స్వేచ్ఛ సమానత్వం ఉండేలా సమసమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తిగా మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు ఎదిగారని అలాంటి వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా విద్య లేనివాడు వివేకం కోల్పోతాడని వివేకం లేనివాడు ప్రగతిని కోల్పోతాడని సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా మహాత్మ జ్యోతిబాపూలే ఎదిగారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ వీర నాగప్ప, స్థానిక తెదేపా నాయకులు షాలి సాహెబ్, ముఖ్యనేతలు కార్యకర్తలు అభిమానులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు ఆచరణలో పెట్టాలి మంత్రి ఎన్ఎండీ ఫరూక్

**ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు**

**నంద్యాల ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం



పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంతోత్సవ సభను మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ పూలే గారు భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. కుల, మత వివక్షలను ఎదుర్కొంటూ సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని పూలే గారు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ, సామాజిక సంస్కరణలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన అవకాశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. మైనారిటీల



కోసం గురుకుల విద్యా సంస్థలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి దారితీసినవని వివరించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్య ప్రాధాన్యతను ఆయన ఎంతో ముందుగానే గుర్తించి,తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఒక మహిళ చదువు కుంటే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది” అనే భావనను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలను కనీసం డిగ్రీ స్థాయి వరకు చదివించి, వారు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలే పేరుతో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల



పోషణ కోసం ‘డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం’, అవసరమైన విద్యాసామగ్రి కోసం ‘విద్యార్థి మిత్ర’ పథకం అమలు అవుతున్నాయని తెలిపారు. డిజిటల్ బోధన విధానాల ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, యువత దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారి జీవితం సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. బాల్య వివాహాలు,కుల అసమానతలు, వితంతు వివాహాల నిషేధం వంటి అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజాన్ని మార్పు దిశగా నడిపిందన్నారు. ఈ మార్పుకు మూలం విద్య మరియు చైతన్యమేనని, భావితరాలకు ఈ విలువలను చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు రమణయ్య గౌడ్, జిల్లెల్ల శ్రీనివాసులు, బాలస్వామి, నాగశేషుడు, సుధాకర్, రామచంద్రరావు, కొమ్ము పాలెం శ్రీనివాసులు, వేణుగోపాల్ నాయుడు తదితరులు జ్యోతిరావు పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష

**నిడదవోలు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ఈనెల 18న నిర్వహించనున్న 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు.



ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికార యంత్రాంగంతో కలిసి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. మాలకోడూరు చెరువు, చినకాశీరేవు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం, మహిళా కళాశాల ప్రాంతాలు, పంగిడి రోడ్డులోని బ్రాహ్మణగూడెం ప్రాంతాల్లో సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ప్రజావేదికల కోసం అనుకూలమైన స్థలాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. సీఎం పర్యటన సాఫీగా సాగేందుకు ట్రాఫిక్, భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మాలకోడూరు చెరువు అభివృద్ధి, వర్షపు నీటి నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాల అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి అధికారులు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సూర్యఘర్ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మండలంలోని షేర్ మొహమ్మద్ పేటలో పీఎం సూర్యఘర్ పథకం ప్రచార రథాన్ని శనివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య) లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌర విద్యుత్ పథకం ద్వారా ప్రజలకు ప్రతి నెలా సగటున రూ 1800 నుండి రూ 2000 వరకు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. ఆర్సీసీ పైకప్పు ఉన్న ఇళ్లకు ప్రభుత్వం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, దాదాపు 35 సంవత్సరాల పాటు ప్రయోజనం కల్పిస్తుందని తెలిపారు. ఒకసారి పెట్టుబడి పెట్టిన తరువాత మూడు సంవత్సరాల్లోనే ఖర్చు తిరిగి వస్తుందని, ఆ తరువాత దీర్ఘకాలం విద్యుత్ బిల్లుల భారం ఉండదని వివరించారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీతో పూర్తిగా ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. ఇతర వర్గాలకు కూడా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. సంస్థ ప్రతినిధి చెరుకూరి ఉదయ్ మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పీఎం సూర్యఘర్ రథాలు ఇంటింటికీ చేరుకుని సౌర విద్యుత్ ప్రయోజనాలను వివరించనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈ రవిచంద్ర, నెడ్క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ మౌలాలి, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన

## మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆలూరు





ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకుని తాలూకా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఆయన జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా సాధికారత కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకుని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటిసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వివిధ అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**కుప్పం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని గుట్టూరు తండా గ్రామాలలో శుక్రవారం చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డాడీ ఆదేశాల మేరకు సీఐ మల్లేష్ యాదవ్





ఆధ్వర్యంలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కుప్పం సీఐ మల్లేష్ గ్రామస్తులకు సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు కుప్పం సిఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు పల్లె నిద్ర చేపట్టి, గ్రామస్తులకు అవగాహన కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# ఘనంగా కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు

**పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం**

**డోన్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ల కుమారుడు టిడిపి యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానుల ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ నందు కేకును కట్ చేసి మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి పుట్టినరోజును పలు సేవా కార్యక్రమాల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తల్లిదండ్రులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కోట్ల సుజాతమ్మల అడుగుజాడల్లోనే నడుస్తూ నిత్యం కార్యకర్తలకు నమ్ముకున్న వారికి ఏ కష్టం వచ్చినా ముందుంటు వారి సమస్యలపై తక్షణం స్పందిస్తూ యువతకు మార్గదర్శంగా నిలుస్తున్న కోట్ల రాఘవేంద్ర రెడ్డికి డోన్ నియోజకవర్గ ప్రజల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,నంద్యాల



జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు సలింద్ర శ్రీనివాసులు యాదవ్,డోన్ టిడిపి పట్టణ అధ్యక్షుడు టి. ఈ. రాఘవేంద్ర గౌడ్,కోట్రికే హరి కిషన్,జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహోన్నత సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

**: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో ఉన్న జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బీసీ నాయకులు, స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య) పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల వివక్ష, అసమానతలను నిర్మూలించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే మహత్తర లక్ష్యంతో మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నమ్మి, మహిళల విద్యకు, పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు ఆయన అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు పునాది వేసి, అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ సమాజానికి మార్గదర్శకురాలిగా నిలిచారని అన్నారు. వారి ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా, మైనేని రాధాకృష్ణ, సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కర్రి చిన్న, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, నకరకంటి వెంకట్, బొల్లేపల్లి భోజరాజు, కొర్రకూటి బొబ్బిలి,గోనెల పద్మ, పున్న ఉపేంద్ర, పునుగుపాటి పుల్లారావు , షేక్ అక్బర్, కటికల అనిల్, షేక్ ఖాసిం, కర్ల జోజి, సాధుపాటి రాజు, కాటగానీ నరసింహారావు,అప్పారావు, ఇజాజ్, ఉమ్మర్, షేక్ మదార్ ఆరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పామిడి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** స్వతంత్ర సమరయోధుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి కాలేజీ గేటు దగ్గర జ్యోతిరావు పూలే



జయంతి సందర్భంగా శనివారం పలు సంఘాలు కూటం నాయకులు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలో వేసి చేసిన సేవలు కొనియాడారు స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి మహారాష్ట్ర రాష్ట్రంలో సతారా జిల్లాలో ఖడ్గం అనే గ్రామంలో 1827లో జన్మించారు ఏడు సంవత్సరాల వయసులోనే ఒక మరాఠీ పాఠశాలలో చేరి ప్రాథమిక విద్యను పూర్తి చేశాడు అయితే మను ధర్మ ప్రకారం బ్రాహ్మణుల మాత్రమే చదువుకోవాల్సిన తక్కువ కులాల వాళ్ళు చదువుకోరాదని చదువుకుంటే పెత్తందారులకి ఇబ్బందులు గురవుతారని తప్పుడు సంకార్దాలు ఇచ్చిన వారిని పక్కన పెట్టి అనేక గ్రంథాలు చదివి జ్యోతిరావు పూలే దేశం కోసం ఎన్నో సేవలు చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ జింకల సంజీవ,ఓబులాపురం వెంకటేష్, బి మోహన్ కృష్ణ,కొండాపురం రంగస్వామి,రాజేష్ నాయక్ ,బోయశేఖర్, మల్లేశ్వర్ రెడ్డి, ఓబులేష్,హమాలి గోపాల్, కొండాపురం శ్రీనివాసులు,కూటమి,నాయకులు పలు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే

## 199వ జయంతి వేడుకలు

**కావలి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పట్టణంలో ని ఆర్. టీ. సి బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన గొప్పతనాన్ని కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోపర్తి నాగరాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహిళల విద్య కోసం అహర్నిశలు కృషి చేశారని మహిళల చైతన్యం కోసం వారి ఎదుగుదల కోసం సమాజంలో మహిళలు అన్ని విధాలుగా



అభివృద్ధి చెందాలని ఎన్నో ఉద్యమాలు ప్రజా పోరాటాలు చేసి వారి అభివృద్ధి చదువుతూనే ముడిపడి ఉందని గ్రహించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే తో కూడా విద్యను మహిళలకు నేర్పిన ఘనత వారి కుటుంబానికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంటరానితనాన్ని అస్పృశ్యతను వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప ఘనత జ్యోతిరావు పూలే గారికే దక్కుతుందని ముఖ్యంగా స్త్రీ విద్య కోసం కృషి చేసిన ఘనత ఆయనకే చెందుతుందని దళితుల వెనుకబడిన తరగతుల కులాల వారి ఆరాధ్య దైవంగా ఈరోజు ఆయన సేవలను కొనియాడడం జరుగుతుందని తెలిపారు ఇలా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని ఆయన భారతదేశం కోసం చేసిన సేవలను కొనియాడుతూ ఆయన జయంతిని స్మరించుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి. బోస్, దళిత జన సంఘర్షణ సమితి అధ్యక్షుడు ఎస్. మల్లి, సిపిఐ నాయకులు కొమ్మలపూడి నర్సింహా రావు, ముక్కు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సీతారామపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దళిత నాయకులు నేలటూరి



జాషువా, కాశిపోగు రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా నవ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త,సామాజిక దార్శనీకుడు నవ సమాజ నిర్మాణ అభినవ గాంధీ మహాత్మా జ్యోతిరావు పూలేనన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యచరణ ఎంతో మహోన్నతమైనదన్నారు. సమాజంలో కుల,లింగ వివక్షకు తావు లేకుండా,విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే పూలే ఆలోచన విధానాన్ని స్ఫూర్తి గా తీసుకొని అనునిత్యం జ్యోతిరావు పూలే ని స్మరించుకుంటూ నవ భారత నిర్మాణానికి నాంది పలికేలా ప్రతి ఒక్క భారతీయుడూ ముందుకు అడుగులు వేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి యూత్ అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), సాగునీటి సంఘం చైర్మన్ నీలి రత్తయ్య నాయకులు ఎడమ తిరుపతయ్య, సుబ్బరాయుడు, జమ్మలమడుగు ఇజ్రాయిల్, షేక్. బాబు, తోట ఏడుకొండలు, జయరాములు, పెద్ద గౌస్,కొడవటికంటి కిరణ్, ఏవి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పరిలో దాహం కేకలను పట్టించుకునే వారే లేరా..?

**మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ.నూర్ అహ్మద్**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ఆస్పరి మండలంలో దాహం కేకలతో ప్రజలు అల్లాడుతున్న పట్టించుకునే వారే లేరా అంటూ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ.నూర్ అహ్మద్ అన్నారు. ఆస్పరి మండలంలో పదివేల జనాభా ఉన్న ఆస్పరి మండల కేంద్రంతో పాటుగా గ్రామాల్లో మూడు వారాలకు ఒకసారి మంచి నీరు సరఫరా చేయడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఆస్పరి లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం, నాయకులు మరియు అధికారులు కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. తాగునీటి సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని నూర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పరి తాగు నీటి సమస్య పరిష్కారానికి పందికోన రిజర్వాయర్ లేదా హంద్రీ నీవా



కాల్వ నీటిని ఆస్పరి గ్రామానికి తరలించాలని ఆస్పరికి దగ్గరలో ఒక సమ్మర్ స్టోరేజ్ చెరువును నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత వేసవిలో యుద్ధప్రాతిపదికన ఆస్పరికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను కోరారు. అలాగే ఆలూరు నియోజకవర్గం నుంచి గత ఇరవై సంవత్సరాలలో ఇద్దరు నాయకులు మంత్రులుగా..పని చేసినా నియోజకవర్గంలో కనీస సౌకర్యాలు, తాగునీరు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా నాయకులు,ప్రభుత్వం ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి, మంచినీటి సమస్య పరిష్కారానికై దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం హెచ్ పి యస్ నాయకులు నాడంగ్ షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నె హార్బర్‌కు...
# మాజీ ముఖ్యమంత్రి రాక

**ప్రైవేటీకరణపై పోరుకు సిద్ధం..!**

**కావలి /జువ్వలదిన్నె ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ భవితవ్యం ఇప్పుడు రాజకీయ చర్చకు కేంద్రబిందువుగా మారింది. ప్రభుత్వం ఈ







హార్బర్‌ను ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో, మత్స్యకారుల పక్షాన నిలబడేందుకు మాజీ ముఖ్యమంత్రి జువ్వలదిన్నె పర్యటనకు వస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో హెలిపాడ్ ఏర్పాటు చేయుటకు తల పరిశీలనకు నెల్లూరు జిల్లా మాజీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, తలసీలా రఘురాం సెంట్రల్ టీం అయినటువంటి శివ శంకర్ ప్రసాద్ మత్స్యకార ప్రాంత నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు.

**ప్రైవేటీకరణపై మత్స్యకారుల ఆందోళన:** వేలాది మంది మత్స్య కారుల జీవనోపాధికి ఆధారమైన జువ్వలదిన్నె హార్బర్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన హార్బర్‌ను ప్రైవేట్ పరంచేస్తే, చార్జీల భారం పెరగడమే కాకుండా తమ హక్కులు కోల్పోతామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అండగా నిలిచేందుకు వస్తున్న మాజీ సీఎం:** ఈ క్లిష్ట సమయంలో బాధితులకు భరోసా ఇచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పర్యటనలో భాగంగా ఆయన హార్బర్‌ను సందర్శించి, స్థానిక మత్స్యకార నాయకులతో సమావేశం కానున్నారు. హార్బర్ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి భవిష్యత్తు కార్యాచరణను ఈ సందర్భంగా ప్రకటించే అవకాశం ఉంది.

**ఉత్కంఠ రేపుతున్న పర్యటన:** మాజీ సీఎం రాకతో జువ్వలదిన్నె ప్రాంతంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మత్స్యకారులకు అండగా ప్రతిపక్షాలు చేస్తున్న ఈ పోరాటం ప్రభుత్వ నిర్ణయంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. ఈ పర్యటన నేపథ్యంలో స్థానిక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి**

**కిసాన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదాతలకు సన్మానం**

**డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**

**కర్నూలు ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ




కార్యాలయంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన అనంతరం, కిసాన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవం కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి నాయుడు మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. మన పార్టీలో ఫ్రంటల్ ఆర్గనైజేషన్ లో కిసాన్ కాంగ్రెస్ ఎంతో కీలకంగా పని చేస్తావుంది. ఆ రోజు మన దేశంలో కరువు కాటకాలతో ఉన్న సమయంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుక వచ్చింది కాంగ్రెస్ పార్టీ. కిలో రూపాయి బియ్యం కానీ ఎన్నో పథకాలతో పేదవారిని ఆదుకుంటుంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే ప్రస్తుత కాలంలోనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిట్టుబాటు ధరలు లేక రైతుల సంక్షేమ పథకాలు తీసుకొచ్చేది కేవలం కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూస్తున రైతులకు కనీసం గిట్టుబాట్టు ధర అందకపోవడం రైతులు నష్టపోయిన పంటకు కనీసం గిట్టుబాటు ధర రాకపోవడం ఇలాంటివి కిసాన్ కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలు అద్భుతమైనవి. రైతు చట్టాన్ని తీసుకొచ్చినపుడు వాటిని మళ్ళీ వెనక్కు నెట్టెంతవరకు వరకు కిసాన్ కాంగ్రెస్ ను అనుసరించాల్సిన అవసరం ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ఇక్కడ కర్నూలు జిల్లాలో రైతులు ఎదురుకుంటున్న సమస్యలు కీలకంగా కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గారు వచ్చిన వెంటనే రైతుల సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇలాగే భవిష్యత్తులో కూడా కిసాన్ కాంగ్రెస్ విభాగం యాక్టీవ్ గా నియోజకవర్గాలలో రైతు సమస్యల పైన పోరాడాలని ఈ రోజు ఆదర్శ రైతులకు సన్మాన కార్యక్రమం చేసుకుంటున్నాము. ఇది మంచి పరిణామం అని క్రాంతి నాయుడు తెలియజేశారు. ముందుగా ఆదర్శ రైతులైన ఏ రామకృష్ణారెడ్డి, ఉప్పల భాస్కర్ రెడ్డి, ఈ భరత్ మొదలగు రైతులకు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మల్లికార్జున యాదవ్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి వశీ భాష, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు కల్లూరు ప్రభాకర్, కేశవరెడ్డి ఆసిఫ్ అలీ ఖాన్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన ఆధ్వర్యంలో...
# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**కావలి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :**పట్టణం లో వైకుంఠపురం సెంటర్ లో కావలి నియోజకవర్గ కుమ్మర యువసేన ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ



జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన బహుజన నాయకులు ఈ సందర్భంగా న్యాయవాది, కుమ్మర యువసేన నియోజకవర్గ ఇంచార్జి బెజవాడ అభిసాగర్ ప్రజాపతి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గారిని స్ఫూర్తిగా తీసుకొని బహుజనులం అంత ఏకమై రాజ్యాధికారానికి బాటలు వేస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి కుమ్మర సంఘం అధ్యక్షులు ఎగురి పెద్దపుల్లయ్య, మాజీ కౌన్సిలర్ల గుడ్లూరి మాల్యాద్రి, న్యాయవాదులు పులి రజిని చక్రపాణి దంపతులు, బహుజన నాయకులు బెజవాడ రవీంద్ర, తుళ్ళూరు శ్రీనివాసులు, ఎగురి పెద్దపుల్లయ్య,కత్తి ఆదిశేషయ్య, పరిశుద్ధ రావు,దార్ల శివకుమార్, రిషికేశ్, ఇస్మాయిల్, సుధీర్, పెంచలయ్య, న్యాయవాదులు దారా శ్రీనివాసులు, గుంజి నరేష్, గుర్రంకొండ సర్దార్,రామ్ వినోద్ రాజ్, సాయికృష్ణ,రమేష్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్11 సూర్య న్యూస్:** సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని ఎస్ కె పి డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలదండలు వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ,మహారాష్ట్ర నందు 1827 ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించినట్లు తెలిపారు.. మొట్టమొదటి విద్యా ప్రదాత . విద్య లేనిది విజ్ఞానం రాదని విజ్ఞానం లేనిది సామాజిక గౌరవం రాదని గ్రహించి విద్యకు 200 సంవత్సరాల క్రితమే నాంది పలికి పాఠశాలలను ఏర్పాటు చేసి, బడుగు బలహీన వర్గాల స్త్రీలకు విద్యను అందించిన మొట్టమొదటి విద్యా ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే. అని కొనియాడారు.నిమ్మన జాతులలో పుట్టి , బడుగు బలహీనులకు పాఠశాలలును ఏర్పాటుచేసి విద్యకు నాంది పలికిన మొట్టమొదటి సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే. ఈయన ఆచరణలను, ఆదర్శంగా తీసుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , మహాత్మ జ్యోతిరావు పూలేని గురువుగా స్వీకరించడం జరిగింది అన్నారు.వెనుకబడిన





కులాల్లో పుట్టి మహనీయులుగా భారత దేశంలో ఆయన తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించినట్లు తెలిపారు.మహనీయులు జననం 11/4/2026. న , మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించినారు. మరణం 28/11/1890 అనారోగ్య కారణాలవల్ల శరీరం సహకరించక మహాత్మ జ్యోతిరావు పూలే28/11/2026న ,తుది శ్వాస విడిచినట్లు తెలిపారు. అమరహే మహాత్మ జ్యోతిరావు పూలే అమ రహే జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే జోహార్ అంటూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గుంతకల్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, గుంతకల్ టౌన్ కాజీపురం రాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ యువసేన మండల ఉపాధ్యక్షులు వన్నూరప్ప మాదిగ ఎం నాగార్జున మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్
# 135వ జయంతి వేడుకలు

**కావలిలో భారీ ప్రదర్శన**

**నెల్లూరు /కావలి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని కావలి





పట్టణంలో శనివారం ఘనంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు, మేధావులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చి బాబాసాహెబ్ చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు.

**ర్యాలీ మరియు ప్రదర్శన:** పట్టణ ప్రధాన కూడళ్ల అంబేద్కర్ కాలనీ గుండా, ఆర్డీవో ఆఫీస్ వరకు, అంబేద్కర్ నీలి రంగు కండువాలు ధరించిన అభిమానులు భారీ బ్యానర్లతో ప్రదర్శన నిర్వహించారు. ఏప్రిల్ 14న అసలైన జయంతి దినోత్సవం ఉన్నప్పటికీ, శనివారం నుండే ముందస్తు వేడుకలను కమిటీ ఘనంగా ప్రారంభించింది.”బోధించు, సమీకరించు, పోరాడు” అనే అంబేద్కర్ నినాదాలను స్మరిస్తూ, నవ భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

**ముఖ్య అతిథుల సందేశం:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అజరామరమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్థానిక దళిత నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు మరియు మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని, జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గంధం ప్రసన్నాంజనేయులు బత్తుల రవిచంద్ర కుందుర్తి శ్రీనివాసులు ఆత్మకూరు రాజేష్ కంచిపాక అరుణ జ్యోతి బాబురావు అంబేద్కర్ మిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**నగరి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు వైద్య



సిబ్బంది ఆశా వర్కర్ లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు శనివారం మండల కేంద్రమైన నిండలోని రాగి మాను గుంట వద్ద జరుగుతున్న ఉపాధి పనుల్లో కూలీలకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఉపాధి ఏపీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ కూలీలకు వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్త చర్యలు భాగంగా ప్రతిరోజు ఆశా వర్కర్ల చే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జ్యోతిరావు పులే జయంతి సందర్భంగా నివాళులర్పించిన
# తెదేపా నాయకులు

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలోని మైలవరం మండలం, మైలవరం లోని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కార్యాలయం నందు మైలవరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో



శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణచివేతకు గురవుతున్న ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసి, సత్య ధర్మశోధక మండలిని స్థాపించి, అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని,ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ ఘననివాళులు అర్పిస్తున్నామన్నారు . కూటమి ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపన దిశగా పాలన కొనసాగిస్తోందిఅన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభ్యాసకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి

**సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ**

**మహబూబాబాద్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ



అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మాట్లాడుతూ... మహిళల కోసం సతీ మణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్ట మొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవి తాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారి న వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజా న్ని స్థాపించారని గుర్తు చేశారు.ఒక మహాను భావుడిని గుర్తు చేసు కోవడం మాత్రమే కాద ని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజవత్ రాఘవేంద్ర,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి సామాజిక విప్లవ పితామహుడు మహత్మ జ్యోతిరావు పూలే

**ఘనంగా బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**హొళగుంద ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని కూటమి (టిడిపి, బిజెపి,జనసేన) నాయకులు మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహేట శేషగిరి, టిడిపి మం.కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,కో కన్వీనర్ జాకీర్, మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి ఆదాం, టిడిపి నాయకులు దుర్గయ్య,రైస్మిల్ మురళీధరాచారి, డీఎస్.భాషా,జనసేన మం.కన్వీనర్ అశోక్,కో.కన్వీనర్ వరాల వీరేష్ తదితరులు అన్నారు. శనివారం జ్యోతి రావు పూలే 199 వ జయంతి వేడుకలను స్థానిక బస్టాండ్లో కూటమి నాయకులు కార్యకర్తలు,ప్రజలు మధ్య వారు ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని,విద్య, వివక్ష,పేదరికం,ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.పూలె వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన





అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని,కనుక సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలేను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాగోడి రాముడు, ఈరప్ప,వైకుంఠం యూత్ నాయకులు గిరి,వలి భాషా,సురేష్ గౌడ్, నాయకులు ఎం.వెంకటేష్,బషీర్,ఎరుకల తిప్పేషి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### బాల్య వివాహం పై కళాజాత బృందం

## అవగాహన సదస్సు

**నగరి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** నింద్ర బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను తెలియజేయడం కోసం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కళాజాత బృందం చే అవగాహన కార్యక్రమం జరిగింది శనివారం మండలంలోని ఇరుగువాయి గ్రామ పంచాయతీలో జరిగిన అవగాహన సదస్సులో నగరి సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కార్వేటినగ రం చెందిన కళాజాత బృందం సాంస్కృతిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు కౌమర దశలో గర్భధారణ వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రేవతి సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### నేడు సిద్దేశ్వరం కు ఎమ్మెల్యే కాకర్ల దంపతుల రాక

**సీతారామపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలంలోని పుణ్యక్షేత్రమైన ఘటిక సిద్ధేశ్వరం కు నేడు (ఆదివారం) ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ,ప్రవీణ దంపతులు వస్తున్నారని మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల పర్యటనలో విజయవంతం చేసేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. కూటమి నాయకులు ఉదయం 8.00గశీ సిద్ధేశ్వరం రోడ్డు ఆర్చ్ వద్దకు చేరుకోవాలని ఆయన కోరారు.



### పూర్తయిన జనాభా గణన 2027

## శిక్షణ కార్యక్రమం

**తాళ్లపూడి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** జనాభా గణన 2027 కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం శనివారం తాళ్లపూడి మండల కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏఎస్ఓ సి హెచ్ నాయుడు మాట్లాడుతూ ఈ నెల 16 వ తేదీ నుండి ప్రజలు తమ కుటుంబానికి సంబంధించిన 33 రకాల సమాచారాన్ని అధికారిక వెబ్సైట్ లేదా యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు పూర్తయ్యిన తర్వాత పొందే స్వీయ గణన నంబరు ఇంటికి వచ్చే న్యూమరేటర్కు అందించాలని సూచించారు. ఈ స్వీయ గణన ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు కొనసాగుతుందని తెలిపారు. మే 1 వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లే సమయంలో ప్రజల నుంచి సమాచారం ఎలా సేకరించాలి సమాధానాలను ఎలా నమోదు చేయాలి వంటి అంశాలను వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.




### డాక్టర్ పైడి అంకయ్య కి అంతర్జాతీయ గౌరవం

**చిత్తూరు బ్యూరో ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** సమాజ సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య కి అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. ప్రపంచ బుక్ ఆఫ్ ఎక్స లెన్స్ రికార్డ్ సంస్థ వారు ఆయనకు ప్రతిష్టాత్మకమైన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స లెన్స్ పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ అంకయ్య సమాజ సేవలో చూపిన అసాధారణ ప్రతిభ, అంకితభావం, నిబద్ధత మరియు ప్రభావవంతమైన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ముఖ్యంగా విద్యా రంగం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పలు సేవా కార్యక్రమాల ద్వారా ఆయన సమాజానికి చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ డాక్టర్ పైడి అంకయ్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కృషి ఇప్పటికే జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోగా, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందడం విశేషంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు డాక్టర్ పైడి అంకయ్య కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




### విద్య అనే ఆయుధంతో సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి

## మహాత్మ జ్యోతిబాపూలే – వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి

**హోళగుంద ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** సమసమాజ స్థాపనకు విద్య అనే ఆయుధంతో సమూల మార్పునకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఆయన విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని ధారపోసి, మహిళా విద్యను ఆనాడే తెరపై తీసుకువచ్చి మహిళలలో చైతన్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు బాపులే అంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను రఘు విద్యార్థిని విద్యార్థులు తదితర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీకాళహస్తిలోని వి.ఎం.పల్లి నందు....

## మెగా కార్డినల్ సెర్చ్... విస్తృత తనిఖీలు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న మాదక ద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ గుప్తా ఐపిఎస్, ఆంధ్రప్రదేశ్ ఈగ ల్ డైరెక్టర్ ఆర్ కె రామకృష్ణ ఐపీఎస్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ డిఎస్పి కే నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగరాజు శ్రీకాళహస్తి రూరల్ సి ఐ ఇబ్రహీం, బియన్ కండ్రిగ సిఐ తిమ్మయ్య, శ్రీకాళహస్తి వన్ టౌన్ ఎస్సై రవి, వన్ టౌన్ ఎస్ఐ స్వాతి, శ్రీకాళహస్తి టూ టౌన్ ఎస్సై రామాంజనేయులు, శ్రీకాళహస్తి టూ టౌన్ ఎస్ఐ జ్యోతి, శ్రీకాళహస్తి రూరల్ ఎస్సై వెంకటేష్, శ్రీకాళహస్తి రూరల్ ఎస్సై ఇమ్మానుయేల్, బి ఎన్ కండ్రిగ ఎస్సై హరిప్రసాద్, తొట్టంబేడు ఎస్సై బాలకృష్ణ మరియు 35 మంది పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 7 గంటల వరకు శ్రీకాళహస్తి పట్టణంలోని వి.ఎం.పల్లి నందు కార్డెన్ అండ్ సెర్చ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా సరైన రికార్డులు లేని 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వి.ఎం పల్లి లో నివసిస్తున్న రౌడీ మరియు సస్పెక్ట్ లకు ఎలాంటి నేరాల్లో పాల్పడకుండా ఉండాలని వార్నింగ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మహిళల పట్ల అఘాయిత్యాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల గురించి సమాచారం ఉన్నట్లయితే 1972 నంబరు కు సమాచారం ఇవ్వాలని , సదరు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.





### నిమ్మగడ్డ మల్లికార్జున్ కుటుంబాన్ని

## పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే

**మహబూబాబాద్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** నిమ్మగడ్డ మల్లికార్జున్ చిన్న కుమార్తె కొంగర నర్మద గత కొద్దిరోజుల క్రితం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి శనివారం హైదరాబాద్ మియాపూర్ లోని నిమ్మగడ్డ మల్లికార్జున్ స్వగృహానికి వెళ్లి శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. నర్మద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు,ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు,ఎమ్మెల్యే పిఆర్ఓ రాజేష్,నిమ్మగడ్డ రాంబాబు,పెండ్యాల బ్రహ్మయ్య,రాము, పెండ్యాల పవన్ తదితరులు పాల్గొన్నారు.





### అంగన్వాడి వారి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై

## అవగాహన కార్యక్రమ ర్యాలీ

**గోనెగండ్ల ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్ల లోని 11వ అంగన్వాడి సెంటర్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుచరిత మరియు సెక్టర్ యూనియన్ వారి ఆధ్వర్యంలో పోషక పక్వాడ కార్యక్రమం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పిల్లలు మరియు యువత చెడు ప్రభావ మొబైల్ వాడకం ద్వారా పిల్లల ఎదుగుదలను మానసికంగాను శారీరకంగాను కృంగదీస్తుందని పేర్కొన్నారు. అలాగే చిన్న పిల్లలకు బాలవివాహాలు చేయడం చట్ట విరుద్ధం. ప్రభుత్వం నిర్ణయించిన కనీస వయస్సు వచ్చిన తర్వాత నే( పిల్లలకు) ఆడపిల్లలకు వివాహం చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు మొదలుకొని పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వరకు పౌష్టికాహారంను సిబ్బంది సూచనల మేరకు ఉపయోగించుకోవాలి. చిన్న పిల్లలకు అంగట్లోని వివిధ రకాల చిప్స్, కురుకురే వంటి ప్యాకింగ్ కవర్ లోని వ్యర్థ పదార్థాలను కొని ఇవ్వకూడదు. వాటిని తినడం ద్వారా అనేక అనారోగ్యలకు గురవుతారన్నారు. అలాగే గోబీ,నూడిల్స్ వంటి జంక్ ఫుడ్, అలవాట్లను పిల్లలకు దూరం చేయాలి. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాలను,మరియు అలాగే గర్భవతులు, పుట్టిన బిడ్డలకు బాలింతలు నిర్ణీత నెల సమయాలలో ఆయా టీకాలులను వేయించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, అనుమక్క,గీత, పుష్ప నాగలక్ష్మి,కృష్ణవేణి,నాగేశ్వరమ్మాజహీరా,మునెమ్మ,వీరదేవి, తదితరులు పాల్గొన్నారు.



### బయ్యారంలో శ్రీ కోదండరామాలయంలో...

## రామకోటి ప్రారంభం

**మహబూబాబాద్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోనీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో రామకోటి ప్రారంభం రాయడం మొదలైందని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు శనివారం తెలిపారు. ఈ రామ కోటి రాయాలనుకునే ఆలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. రామ రామ అని కోటి సార్లు రాయడాన్నే “రామకోటి” అంటారని, ఈ రెండక్షరాల నామం రాయడం వల్ల ఎన్నో జన్మల పుణ్యం కలుగుతుంది అర్చకులు తెలిపారు. రామకోటి రాయడం ముక్కోటి ఏకాదశి, ప్రతి నెలలో వచ్చే పునర్వసు నక్షత్రం, ఏకాదశి, పౌర్ణమి లేదా మంగళ, గురువారాల్లో, కార్తీక మాసం, మాఘ మాసం, వైశాఖ మాసాల్లోని ముఖ్యమైన రోజుల్లో రామకోటి రాయడం మొదలుపెట్టే విశేష ఫలాలు అందుతాయని సుదర్శన చార్యులు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని మూడు సార్లు రామా రామా రామా అని నాలుగోసారి రామ అని రాయవలెను, మనసులో ఎటువంటి ఇతర విషయాలు గుర్తుకు రాకుండా రాముని గురించి ఎక్కువగా ఆలోచిస్తూ, రామనామం రాయాలని,రామకోటి పూర్తయ్యేంతవరకు ఆ రామకోటి పుస్తకాలు పూజామందిరంలో ఉంచాలి. రామకోటి పూర్తయిన తర్వాత ఆ పుస్తకాలను పట్టుకుని వెళ్ళి అయోధ్య రామ మందిరంలో సమర్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లా వెంటటేశ్వరరావు,పెద్దినేని వెంటటేశ్వరరావు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**చిలమత్తూరు ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** మండల పరిధిలోని దేమకేతేపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. బస్సు సౌకర్యం లేక కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళ్తూ ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యను గుర్తించిన వీఎంఎం సభ్యులు స్పందించారు. ఇన్చార్జ్ హెచ్ఎం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో 17 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. దీంతో విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకునే అవకాశం కలగడంతో పాటు ప్రయాణం సులభంగా మారనుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహప్ప, సుధ, వీఎంఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాలికల విద్యకు పూలే దంపతుల సేవలు చిరస్మరణీయం – గుమ్మనూరు నారాయణస్వామి

### సమాన సమాజ నిర్మాణమే పూలే ఆశయం - విద్యార్థులకు పిలుపు

**గుంతకల్లు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** స్థానిక డాక్టర్ సరోజినీ నాయుడు పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం విద్యార్థుల ఉత్సాహంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సమక్షంలో ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానుభావుల్లో జ్యోతిరావు పూలే ఒకరని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత నాయకుడు పూలే అని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా విస్తరణ అనే మూడు ముఖ్య సూత్రాలతో సమాజాన్ని ముందుకు నడిపిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని అన్నారు. ప్రత్యేకంగా బాలికల విద్యకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత గురించి వివరించిన గుమ్మనూరు నారాయణస్వామి, తన భార్య సావిత్రిబాయికి స్వయంగా విద్య నేర్పించి దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత జ్యోతిరావు పూలే దంపతులకు చెందుతుందని చెప్పారు. ఆ కాలంలో ఉన్న సామాజిక అడ్డంకులను అధిగమించి బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించడం గొప్ప విప్లవాత్మక చర్యగా ఆయన అభివర్ణించారు. నేటి సమాజంలో కూడా పూలే దంపతుల ఆశయాలు ఎంతో ప్రాసంగికమని, ప్రతి ఒక్కరూ వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని, ముఖ్యంగా బాలికలు విద్యలో ముందుకు రావడం ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. శంకరయ్య మాట్లాడుతూ....విద్యార్థులు పూలే దంపతుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. సమాజ సేవ భావనతో ముందుకు సాగాలని, విద్యతో పాటు మంచి విలువలను కూడా అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా పూలే దంపతుల సేవలను స్మరించుకున్నారు. రామన్న చౌదరి, ఆనంద్, అరుణ్,మస్తానప్ప, ఫజులు,రెహమాన్ తదితరులు మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. పెంచలపాడు వెంకటేష్, నందీష్, ఆనంద్, అరుణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పూలే దంపతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ జయంతి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగింపులో అందరూ పూలే దంపతుల ఆశయాలను అనుసరించి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.



సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



# వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి:ఎస్ఐ.తిరుపాల్ నాయక్**

**వేంపల్లె ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే



చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ వాహనదారులకు పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. వాహనాల వెంట రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుదర్శన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## SKIIMS కళాశాలలో వైభవంగా జ్యోతీరావ్ పులే

# జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలం లో కాపు గున్నేరి గ్రామ సమీపంలోని శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (రాఖ××మీా)




కళాశాలలో శనివారం ఉదయం జ్యోతీరావ్ పులే 199 వ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాం డెంట్ మిద్దెల హరి ,ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి ,హెచ్ఓడీలు,బోధన బోధనేతర సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.కళాశాలలో జ్యోతీరావ్ పులే చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి, పూజా కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మిద్దెల హరి ప్రసంగిస్తూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడటైన జ్యోతీరావ్ పులే సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషిని. అతను స్థాపించిన బాల్య హత్యా ప్రతిబంధక్ గృహ, సత్యశోధక్ సమాజ్, మరియు బాలికల పాఠశాలల గూర్చి విసిదీకరించడం జరిగినది.ఈ సందర్భంగా విద్యార్థులు జ్యోతీరావ్ పులే జీవిత తత్వం, విద్యా తత్వం మరియు సమాజ సేవ దృక్పథాన్ని తెలుసుకొని స్ఫూర్తిని పొందారు.

## వైభవంగా మహాత్మా జ్యోతిరావు పూలే

# జయంతి 200 వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు తిరుపతి జిల్లా కలెక్టర్





కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేసుకున్నారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు జ్యోతిరావు పూలే మరియు సావిత్రీబాయి పూలే వేషధారణలో అలరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు మరియు నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ తుడా వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు,మాజీ మంత్రి పరసా రత్నం, భాజపా నాయకుడు జల్లి మధుసూదన్ యాదవ్, జ్యోతిరావు పూలే అభిమాన సంఘాల నాయకులు జిల్లా అధికారులు,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో

# మహాత్మా జ్యోతిబా పూలే కు ఘన నివాళి

**తిరుపతి ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.



కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ అమరయ్య తో పాటు అధికారులు పుష్పాంజలితో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభా పూలే అని కొనియాడారు. అంటరానితనం నిర్మూలనకు, కుల వివక్షతకు, వితంతువుల ఉద్ధరణకు, మహిళలకు విద్య అవసరమని వారికోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయన చేసిన సేవలు దేశం ప్రజలకు ఎప్పుడూ గుర్తుంచుకోవాలని తెలిపారు. అలాగే పూలే సతీమణి కూడా సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్త అని, ఆమె బాలికలు, స్త్రీల విద్యకు ఎంతో పాటు పడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, మేనేజర్ హాసీమ్, అన్ని విభాగాల సిబ్బంది, పాల్గొన్నారు.

# మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం:గిత్త

**జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గిత్త...ఘన నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు**

**నందికొట్కూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటికీ మార్గదర్శినియమని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. నందికొట్కూరు పట్టణంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో






కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రశ్నించే తత్వాన్ని ప్రజలకు నేర్పి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా మహత్మ పూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. పూలే దేశంలో సామాజిక చైతన్యానికి నాంది పలికిన మహోన్నత సంఘసంస్కర్త అని ఆయన కొనియాడారు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే జీవితాంతం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి 1848 బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించడం తద్వారా విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. నేటి యువత పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రయాణం సాగిస్తూ సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. మహత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త వాల్మీకి సంఘం నాయకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు లు మాట్లాడుతూ 18 73 లో పూలే నాయకత్వంలో స్థాపించిన సత్యశోధక సమాజం ద్వారా కులమత బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు పూలే కృషి చేశారన్నారు. చిరస్మరణీయమైన ఆయన రచనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు. సమాజంలో నేటికీ ఇంకా కొనసాగుతున్న కుల వివక్షత అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు పూలే చూపిన మార్గంలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ సురేంద్రనాథ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్,భాస్కర్ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ మూర్తి జావలి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు జమీల్,నిమ్మకాయల రాజు, తెలుగు యువత నాయకులు మద్దిలేటి, తెలుగు మహిళా నాయకురాలు డాక్టర్ వనజ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ వజ్రోత్సవాల వేడుకలకు

# అంజూరు శ్రీనివాసులకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 75 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వజ్రోత్సవాలు వేడుకలు



నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన మాజీ ధర్మకర్తల మండల అధ్యక్షులు , శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అంజూరు శ్రీనివాసులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఒంగోలులో నిర్వహించే ఈ కార్యక్రమానికి హాజరయ్యి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్ యాదవ్, ప్రాంతీయ కార్యదర్శి మస్తాన్, శ్రీధర్ రాయల్, పసుపులేటి శ్రీనివాస్ కుమార్, పి ఆర్ బాబు, ఒ కుమార్, ఆర్ఎస్ నాయుడు, సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు కృషి

**తిరుపతి ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిరావ్ గోవిందరావ్ పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలని ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు పి.



అయూబ్ ఖాన్, కె. గురవయ్య కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో అసమానతల నిర్మూలనకు పూలే కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. సంస్థ ఉద్యోగులందరూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, కె. ఆదిశేషయ్య, సిహెచ్ రామచంద్ర రావు, జనరల్ మేనేజర్లు సురేంద్ర రావు, విజయన్, విద్యుత్ ఎంప్లాయిస్ అసోసియేన్ నాయకులు చలపతి, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిద్దేశ్వరంలో స్వామి వారి కళ్యాణం

**సీతారామపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :**

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన సీతారామపురం మండలంలోని ఘటిక సిద్దేశ్వర క్షేత్రంలో నేడు (ఆదివారం) శ్రీరామ్ బాల సుబ్బరాయుడు శ్రేష్టి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అగస్త్యేస్వర శివలిం గము, నంది, సింహ వాహనములు , శిఖర ప్రతిష్టాపన మహోత్సవాలలో చివరి రోజైన ఆదివారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరుగుతుందని నిర్వహకుడు శ్రీరామ్ మహేష్ తెలిపారు. శనివారం కలశ అర్చనలు, క్షీర ధాన్యాది వాసములు, ఆలయ ప్రదక్షిణ ఉత్సవము హోమాలు నిర్వహించమన్నారు. ఆదివారం జపదులు కళ్యాణ హోమములు అర్చనలు యంత్ర ప్రతిష్ట అగస్తేశ్వర శివలింగము నంది సింహ వాహనముల ప్రతిష్ట కుంభాభిషేకము పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజన వసతి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# సెన్సస్ మొదటి విడత శిక్షణ విజయవంతం

**ఫీల్డ్‌లో సమర్థతకు సిబ్బందికి మార్గదర్శనం**

**మర్రిపాడు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనాభా గణన (సెన్సస్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన మొదటి విడత మూడు



రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్‌లకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, విధానాలు మరియు ప్రాయోగిక అవగాహన అందించబడింది. శిక్షణలో భాగంగా గణాంక సేకరణ పద్ధతులు, డిజిటల్ పరికరాల వినియోగం, మొబైల్ యాప్‌ల ద్వారా డేటా నమోదు, అలాగే ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను ఎలా సమర్థంగా పరిష్కరించాలో ఫీల్డ్ ట్రైనర్లు వివరణాత్మకంగా వివరించారు. ప్రతి అంశాన్ని ప్రాక్టికల్ డెమో ద్వారా తెలియజేయడంతో సిబ్బంది స్పష్టమైన అవగాహన పొందారు. ఇందులో భాగంగా నందవరం గ్రామంలో మోడల్ సర్వే నిర్వహించగా, మండల తహసీల్దార్ అనిల్ కుమార్ స్వయంగా పాల్గొని శిక్షణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “సెన్సస్ ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమైనది. శిక్షణ పొందిన సిబ్బంది బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేసి ఖచ్చితమైన గణాంకాలను సేకరించాలి” అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లు కలిశెట్టి రాజేంద్ర కుమార్, హరనాథ్, ఏ.ఎస్.ఓ రామ్ కిషోర్ తదితరులు పాల్గొని శిక్షణను విజయవంతంగా నిర్వహించారు.మొత్తంగా ఈ శిక్షణ ద్వారా సిబ్బంది ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధమై, రాబోయే సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కీలక పాత్ర పోషించనున్నారు.

# సామాజిక విప్లవ సూర్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**పుంగనూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** పట్టణంలోని ఇందిరా సర్కిల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జంయతిని ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అన్నదానం నిర్వ హించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అంచలంచలుగా పోరాడి అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి గా మరియు అక్షర యోధుడిగా సామాజిక విప్లవ మార్పులో సూర్యుడిగా ఎదిగిన మహిళా విద్య హక్కు కల్పించిన ప్రథమ యోధుడిగా మహత్మ జ్యోతిబాపూలే ఎదిగారని అలాంటి వ్యక్తి ఆశయాల కోసం అహర్నిశలు ప్రతి ఒక్కరూ






పాటుపడాలని అన్నారు.భారతదేశంలో మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని అలాంటి మూఢనమ్మకాలను నిర్మూలించటం కోసం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువుతూనే సమూల మార్పులు సాధ్యమని సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు.వితంతువులకు ఆశ్రయం కల్పించటం సంఘసంస్కర ణాత్మక కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ విద్యతో సమాధానం చూపాలని కోరిన ఏకైక యోధులని అన్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా మహిళలకు విద్య చెప్పటం,ఆనాటి కాలంలోనే మూఢనమ్మకాలను దూరం చేస్తూ, ప్రజలలో చైతన్యం తీసుకురావటం,మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు కూడా స్వేచ్ఛ సమానత్వం ఉండేలా సమసమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తిగా మహత్మ జ్యోతిబాపూలే దంపతులు ఎదిగారని అలాంటి వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు వారు పిలుపునిచ్చారు.అంతేకాకుండా విద్య లేనివాడు వివేకం కోల్పోతాడని వివేకం లేనివాడు ప్రగతిని కోల్పోతాడని సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా మహత్మ జ్యోతిబాపూలే ఎదిగారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డియస్పి సుకుమార్,భారతీయ జనతా పార్టీ నాయకులు గన్నా మధన్ మోహన్,మల్లికారాణి,బహుజన హక్కుల సాధన సమితి అధ్యక్షురాలు ప్రతిభ, గంపల గంగరాజు, విజయ ప్రతాప్, శ్రీనివాసులు, సుమిత్రరమణ, కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల ఇసుక టన్నుల నిల్వలను
# ఏర్పాటు చేయండి

**: మైనింగ్ ఏడి ఫణి భూషణ్ రెడ్డి**

**తాళ్లపూడి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఓపెన్ రీచ్ మరియు బోట్ మెన్ సొసైటీ పరిధిలో ఉన్న ఇసుక ర్యాంపులలో ఇసుకను స్టాక్ పెట్టుకోవాల్సిందిగా ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యాయని సాండ్ మైనింగ్ ఏడి ఫణి భూషణ్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలోని మండలం లో ఉన్న పలు ర్యాంపులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఇసుక రీచ్ల ద్వారా 10 లక్షల టన్నులు ఇసుక నిల్వలు ఏర్పాటు చేయాలని అన్నారు. జూన్ నెలలో వరద ప్రభావం ఉంటుంది కాబట్టి మే నెలాఖరుకు ఓపెన్ రీచ్లు మూసి వేయబడతాయని అన్నారు. అనంతరం జూన్ నెల నుండి గోదావరి హెచ్చుతగ్గులను బట్టి బోట్ మెన్ సొసైటీలు ర్యాంపులు పనిచేస్తాయని అన్నారు. ఫణి భూషణ్ రెడ్డి తో పాటు సర్వేయర్ శ్రీనివాస్ ఉన్నారు.



## నేడు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

**సీతారామపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** స్థానిక ఆదర్శ పాఠశాలలో 2026 - 27 విద్యా సంవత్సరంకు గాను ఆరొ తరగతిలో చేరే విద్యార్థులకు నేడు ఆదివారం ప్రవేశ పరీక్ష ఉంటుందని శనివారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సిరిపురపు సమీరా రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పరీక్ష 12 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, వాటర్ బాటిల్, బ్లూ లేదా బ్లాక్ పెన్, తీసుకొని 8:30 గంటలకల్లా పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని తెలిపారు. తమ హాల్ టికెట్లో ఫోటో ముద్రణ సరిగా లేకపోతే పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు తీసుకుని పరీక్షకు హాజరు కావాలని ఆమె తెలిపారు.



## ఘనంగా మహాత్మా జ్యోతీరావు పూలే
# జన్మదిన వేడుకలు

**తిరుపతిఏప్రిల్ 11సూర్య న్యూస్:** వైఎస్ఆర్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీసెల్ అధ్యక్షులు చిన్నియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్రెడ్డి, రాష్ట్ర పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్రెడ్డి ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకుల మధ్యన పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డి ఒక్కొక్కరుగా ముందుకు వచ్చి పూలే చిత్రపటానికి నివాళి అర్పించిన పార్టీలోని బీసీ నేతలు అనంతరం వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ నేతలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డి అనంతరం బీసీ నేతలకు కేక్ తినిపించి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి



**బీసీ నేతలకు ఘన సత్కారం:** చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ ముఖ్యనేతలు అందరికీ చెవిరెడ్డి మోహిత్రెడ్డి ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి బీసీ నేతలు అందరినీ గౌరవంగా సన్మానించి పూలే ఆశయాల సాధనకు కష్ట పడి పనిచేయాలన్నారు.

**చెవిరెడ్డి మోహిత్రెడ్డి స్పీచ్:** మహాత్మ జ్యోతీరావు పూలే బీసీలకే కాదు అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయులుఅణగారిన వర్గాలకు వెన్నుదన్నుగా నిలబడి ఆర్థికంగా సామాజికంగా వారిని బలోపేతం చేయడానికి ఆయన పడ్డ కష్టం వర్ణనాతీతం పదిమందికీ ఆదర్శంగా నిలబడటమే కాకుండా బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు పూలే చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శంజ్యోతీరావు పూలే ఒక్కరే కాదు ఆయన సతీమణి సావిత్రీ బాయిపూలే కూడా మహిళలకు చదువు ఎంతో అవసరమని చాటిచెబుతూ భారత దేశంలోనే మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా ముందుకు రావడం గొప్పవిషయం.జ్యోతీరావు పూలే ఆశయాల సాదనకై వైఎస్ఆర్సీపీ తరపున తాము పనిచేస్తామని, బీసీలు పార్టీకి వెన్నెముకలా నిలబడి జగనన్న వెంట నడవడానికి సిద్ధంగా వున్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి బీసీల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు. బీసీలు కూడా ఆయనను అక్కున చేర్చుకుని ఆదరిస్తున్నారు. తమ పార్టీకి బీసీలే వెన్నెముక, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వారి ఎదుగుదలకు కృషి చేస్తాం అన్నారు.

## పెద్ద ఇర్లపాడులో చిన్నారులకు
# ఎడ్యుకేషనల్ కిట్లు పంపిణీ

**ఉదయగిరి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ప్రకాశం జిల్లా, పి.సి.పల్లి మండలం పెద్ద ఇర్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చిన్నారులకు ఎడ్యుకేషనల్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరి యల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మూడు నోట్బుక్స్, ఒక ఎగ్జామ్ ప్యాడ్, ఒక వాటర్ బాటిల్, ఒక జ్యామెట్రీ బాక్స్, బిస్కెట్లు వంటి అవసరమైన విద్యా సామగ్రిని అందించారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకోవడానికి ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. పాస్టర్ సాల్మన్, పాస్టర్ డేవిడ్, పాస్టర్ ఏసోబు, పాస్టర్ ఇర్మియా అభ్యర్థన మేరకు ఫౌండేషన్ వెంటనే స్పందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి. ఎడ్వర్డ్ మాట్లాడుతూ, చిన్నారులు చిన్న వయసులోనే మంచి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగగలరని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే మూలస్థంభమని ఆయన అన్నారు. అదేవిధంగా, ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, ఇతర అవసరమైన సామగ్రి కూడా దశలవారీగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ రవి, పాస్టర్ జయరావు తదితరులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. గ్రామస్థులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.




## పంచాయతీ అధికారుల సాక్షిగా....
# అధిక పార్కింగ్ వసూలు చేస్తున్న కాంట్రాక్టర్..!

**హిందూపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రం కేంద్రంలో వెలసిన వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో పంచాయతీ అధికారులు సాక్షిగా కాంట్రాక్టర్ ఒక కారుకు 50 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా అక్రమంగా 80 రూపాయలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. పంచాయతీ అధికారుల సాక్షిగా అక్రమ వసూళ్లు పాల్పడుతున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. శనివారం లేపాక్షి మండల కేంద్రంలో ఆలయానికి వచ్చిన యాత్రికులనుండి అధిక మొత్తంలో పార్కింగ్ ఫీజు చేస్తున్నారని పలుమార్లు హెచ్చరించినప్పటికీ చర్యలు తీసుకోవడం అధికారులు మీనమేషలు లెక్కిస్తున్నారని లేపాక్షి మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ ఈ విషయంపై కలెక్టర్ గారు స్పందించి చర్యలు తీసుకోవాలని లేపాక్షి ప్రజలు కోరుతున్నారు చర్యలు తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బిజెపి నాయకులు ఈశ్వర్ , రాజు తదితరులు హెచ్చరించారు.






## పూలే జయంతి వద్ద టీడీపీలో
# వర్గ విభేదాలు బహిర్గతం..!

**నందికొట్కూర్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** పట్టణంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం రాజకీయ వాగ్వాదానికి వేదికైంది. పూలే విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర మాటల యుద్ధం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణ టీడీపీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారని రెండో వార్డు మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన భాస్కర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ను ప్రశ్నించడంతో ఇరువురి మధ్య బహిరంగ వాగ్వాదం చోటుచేసుకుంది.నువ్వెంత... నువ్వెంత" అంటూ పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనతో టీడీపీలో వర్గ విభేదాలు స్పష్టంగా బయటపడ్డాయి.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎమ్మెల్యే గిత్త జయసూర్య జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేసి వివాదాన్ని సర్దిచెప్పారు.ఈ ఘటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.



# స్వచ్ఛరథాన్ని సద్వినియోగం చేసుకోండి

**: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**రెడ్డిగూడెంలో స్వచ్ఛరథం ప్రారంభం**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** స్వచ్ఛ గ్రామ రూపకల్పనకు కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి ప్రతిగా నిత్యావసర సరుకులను అందించే స్వచ్ఛ రథాన్ని రెడ్డిగూడెంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలు తమ వద్ద ఉన్న పాత సామగ్రిని ఇచ్చి ప్రతిఫలంగా నిత్యావసరాలు పొందవచ్చన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సమాజం బాగుంటుందని తెలిపారు.ప్రజల నుంచి పాత ప్లాస్టిక్ డబ్బాలు, మిల్క్ ప్యాకెట్లు, పాలిథిన్ కవర్లు, ఐరన్, స్టీల్ వంటి 29 రకాల వస్తువులను సేకరించి అందుకు ప్రతిగా కొబ్బరినూనె, సర్ఫ్, నూనె, గోధుమపిండి, మినపప్పు, కంపర్ట్ వంటి 12 రకాల సరుకులను అందజేస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడించారు. దీన్ని సద్వినియోగం చేసుకుని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# తృటిలో తప్పిన ప్రమాదం... కారు బోల్తా

**కర్ణాటక వాసులకు స్వల్ప గాయాలు**

**వేముల ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పులివెందుల--కడప ప్రధాన రహదారిపై స్థానిక వేల్పుల వద్ద తృటిలో తప్పిన ప్రమాదం. కర్ణాటకకు చెందినవ్యక్తులు కారులో ప్రయాణిస్తుండగా, వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల సమాచారం ప్రకారం, వేగంగా వెళ్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డుపక్కకు దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వాహనం తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## రాజమహేంద్రవరంలో...
# వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ప్రారంభం

**అధునాతన కంటి పరీక్ష పరికరాలకు శ్రీకారం**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** బొల్లినేని హాస్పిటల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన "వాసన్ ఐ కేర్ హాస్పిటల్" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునాతన సాంకేతికతతో కూడిన కంటి పరీక్ష యంత్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, ఇతర వైద్యులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ కంటి ఆస్పత్రి ద్వారా నగర ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు.






# మా ఇష్టం ప్రభుత్వ ఆస్తినైన అమ్మేస్తాం..!

**మండలంలో స్కూల్ ప్లేట్ల వ్యవహారం...డిస్పోజల్ కేంద్రంలో తూకం వేస్తున్న దృశ్యాలు**

**వెలుగులోకి విచారణకు డిమాండ్ చేస్తున్న గ్రామ ప్రజలు**

**హుకుంపేట ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గల గర్ల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ప్లేట్లు పాత ఇనుప కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న దృశ్యాలు న్యూస్ టుడే కెమెరాలకు చిక్కాయ్ దింతో ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది పాఠశాల ప్రాంగణం నుంచి ఆటోలో ప్లేట్లను ఎక్కించి తీసుకెళ్లినట్లు ఓ ఆకాసరామ్మన్న సమాచారం ఇవ్వగా ఆ తర్వాత పాత సామాన్లు కొనుగోలు చేసే కేంద్రానికి చేరుకున్న కొందరు ప్లేట్లను బస్తాలలో వేసి తూకం వేస్తున్న సమయంలో తీసిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ప్లేట్లు అధికారిక విధానంలోనే డిస్పోజ్ చేయబడ్డాయా లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి అందులో రెండో శనివారం సెలవు కావడంతో అనుమానం మరింత బలపడుతుంది. ప్రభుత్వ పథకాల కింద వినియోగించే సామగ్రిని తొలగించే ప్రక్రియలో నిబంధనలు పాటించాల్సి ఉండటంతో అవి అమలు అయ్యాయా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి స్థానికులు ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించి నిజానిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు ఇదిలా ఉండగా ఈ విషయంపై సంబంధిత ఏటిడబ్ల్యూఓ ను వివరణ కోసం ఫోన్ ద్వారా సంప్రదించగా ఆమే అందుబాటులోకి రాలేదు అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





సూర్య
ఆదివారం 12 ఏప్రిల్, 2026

# అనంతపురంలో ప్రత్యేక శుభ్రత దౌత్యం వేగం

## - కలెక్టర్ ఆకస్మిక తనిఖీలతో మెరుగైన పరిశుభ్రత

**అనంతపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌కు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆకస్మిక తనిఖీలు మరింత వేగం తెచ్చాయి. శనివారం నగరంలోని వేణుగోపాల్ నగర్, గుత్తి రోడ్డు, చెరువుకట్ట రోడ్డు, పాత ఊరు బస్టాండ్, నీరుగంటి వీధి, శ్రీకంఠం సర్కిల్ తదితర ప్రాంతాల్లో కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన కలెక్టర్, గత నెలతో పోలిస్తే పరిశుభ్రతలో మార్పులు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. శానిటేషన్ మెరుగుపడిందని ప్రజలు స్పందించగా, కొనసాగుతున్న చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థలో మొత్తం 50 డివిజన్లు ఉండగా, మార్చి 26 నుంచి జూలై 18 వరకు అన్ని డివిజన్లలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 1 నుంచి 11వ డివిజన్లలో ఈ కార్యక్రమం పూర్తికాగా, ఆయా ప్రాంతాల్లో నిర్వహణను కలెక్టర్ సమీక్షించి అధికారులకు అభినందనలు తెలిపారు. నిర్దేశిత గడువులోగా అన్ని డివిజన్లలో శానిటేషన్ డ్రైవ్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ఇంచార్జి ఎంహెచ్ఓ నరసింహులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.





# కరుడుగట్టిన నేరస్థుడిపై పీడీ యాక్ట్ అమలు

## - కడప సెంట్రల్ జైలుకు తరలింపు

**శ్రీ సత్యసాయి జిల్లా ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** తనకల్లు మండలం నందిగానపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి సాయికుమార్‌పై పీడీ యాక్ట్ అమలు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సాయికుమార్‌పై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో మొత్తం 43 దొంగతనం కేసులు నమోదైనట్లు వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖ

**శ్రీ సత్య సాయి జిల్లా: ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్



కుమార్ ఆదేశా ల మేరకు, అదనపు ఎస్పీ శ్రీమతి అంకిత సురాన మార్గదర్శకత్వంలో కార్యక్ర మం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయుధ దళ ఉపాధికారి శ్రీనివాసులు మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. సమాజంలో ఉన్న వివక్షలను తొలగించడానికి పూలే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. విద్యలో వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు, కులమత భేదాలు లేని సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు అపారమన్నారు. ప్రపంచానికే పూలే జీవితం స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుధ దళ ఉపాధికారి తో పాటు రిజర్వ్ అ ధికారులు మహేష్, ప్రదీప్ సింగ్, వీరన్న, ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేదలకు వరం

## - కూలీల సంఖ్య పెంచాలి: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** ఉపాధి హామీ పథకం పేద కూలీలకు గొప్ప వరమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కూలీల సంఖ్యను పెంచి పనితీరును మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. కూలీల హాజరు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వేతనాలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతి గ్రామంలో ఎక్కువ మంది కూలీలను నమోదు చేసి, వారికి అధిక పనిదినాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# చెత్త- చీకటి- దాహంతో అల్లాడుతున్న మర్రిపాడు..!

## పంచాయితీఎన్నికల ముందు కూడా మారని పాలన... ఓటుతో బుద్ధి చెప్తామంటున్న ప్రజలు..!

**మర్రిపాడు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ పరిధిలో ప్రాథమిక సౌకర్యాల కొరత తీవ్ర స్థాయికి చేరి ప్రజల జీవనాన్ని దుర్భరంగా మార్చుతోంది. చెత్తతో నిండిపోయిన వీధులు, రాత్రివేళల్లో చీకట్లో మునిగిపోయే రహదారులు, తాగునీటి కోసం ప్రజలు పడుతున్న తంటాలు---ఈ మూడు ప్రధాన సమస్యలు కలిసి మర్రిపాడును సమస్యల గుట్టగా మార్చాయి. ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ పాలనలో ఎలాంటి మార్పు కనిపించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు చెత్త కుప్పలతో నిండిపోవడం వల్ల దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారస్తులు ఎక్కడ పడితే అక్కడ చెత్తను పారవేయడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. తాగి పారేసిన కొబ్బరి బొండాలు రహదారులపై పేరుకుపోవడంతో వాహనదారులు జారి పడే ప్రమాదం కూడా పెరిగింది. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా రాత్రివేళల్లో వీధి దీపాలు లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. చాలాచోట్ల లైట్లు పనిచేయకపోవడం, మరికొన్ని చోట్ల అసలే ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు చీకట్లోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల ప్రమాదాలు, దొంగతనాల భయం పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా తీవ్రమైన సమస్యగా తాగునీటి కొరత నిలిచింది. సరైన సమయానికి నీటి సరఫరా లేక ప్రజలు



దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తోంది. రాత్రివేళల్లో కొందరు చెత్తను పారేస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కూడా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కూడా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకపోవడం రాజకీయంగా కూడా చర్చనీయాంశమవుతోంది. ప్రతిపక్ష నాయకులు పాలక వర్గాల వైఫల్యాన్ని ఎండగడుతుండగా, అధికార పార్టీ నాయకులు హామీలకే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న ఎన్నికల్లో



తమ ఓటుతో సరైన గుణపాఠం చెబుతామని గ్రామ ప్రజలు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ప్రాథమిక సౌకర్యాలు కూడా కల్పించలేని నాయకులను ఇకపై సహించబోమని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చెత్త చెదారాన్ని పూర్తిగా తొలగించడం, వీధి దీపాలను ఏర్పాటు చేయడం, తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం, చెత్త వేయేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ సమస్యలు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మర్రిపాడు ప్రజల సహనం చివరి దశకు చేరుకుంది... వెంటనే చర్యలు తీసుకోకపోతే ఈ అసంతృప్తి ఎన్నికల్లో భారీ ప్రభావం చూపడం ఖాయం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రాష్ట్రస్థాయి కుడో పోటీలలో బంగారుపతకం సాధించి జాతీయ స్థాయి

# పోటీలకు అర్హత సాధించిన కర్నాటి తరుణ్కుమార్

**చిలకలూరిపేట ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** ఈ నెల విశాఖపట్నంలోని గోపాలపట్నం డి.యస్.ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 2వ రాష్ట్రస్థాయి కండో పోటీలలో




గుంటూరు జిల్లా నుండి కర్నాటి తరుణ్ కుమార్ పాల్గొని, కుడోఫైట్ విభాగంలో విశేష ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించాడు. ఈ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాలతో పాటు గుంటూరు జిల్లా నుండి కుడో అసోసియేషన్ గుంటూరు జిల్లా సెక్రటరీ సిద్ధార్థ గారి నేతృత్వంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మన చిలకలూరిపేటకు చెందిన కర్నాటి స్వామిదాసు కుమారుడు తరుణ్ కుమార్ జాతీయస్థాయికి అర్హత సాధించాడు. ఈ ఘనతను సాధించిన తరుణ్ కుమార్కు పలువురు పెద్దలు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో కూడా బంగారు పతకాన్ని సాధించి మన రాష్ట్రానికి, జిల్లాకు, ముఖ్యంగా చిలకలూరిపేటకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. తరుణ్కుమార్కు కుడోలో శిక్షణ యిచ్చిన మాస్టర్ కె. రాంబాబు మరియు జిల్లా సెక్రటరీ సిద్దార్థకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఘనత సాధించిన తరుణ్కుమార్కు చిలకలూరిపేటలోని పలువురు మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ బత్తుల విక్రమ్, యస్.కె.దరియావలి, వై.సురేష్,పి.నాగరాజు, తదితరులు అభినందించారు.

## వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే

# జయంతి వేడుకలు

**చిలకలూరిపేట ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు దరియావలి పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కందుల శ్రీకాంత్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దరియావలి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనాన్ని రూపుమాపడానికి జ్యోతిరావు పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మహిళా విద్య, అభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ రాచుమాంటి చింతారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, వాణిజ్య విభాగం అధ్యక్షులు కొప్పురావూరి పటేల్, ఆలా శివగోపి, అల్లాడి రవి, మైలా రాజేష్, కమ్మవరపాలెం సుబ్బారావు, చెంచు రాజు, యామర్తి రవి, పందుల బుల్లిబ్బాయ్, ఏకంబరపు సునీత, కంచర్ల సునీత మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజమండ్రిలో ట్రాఫిక్ కట్టుదిట్టం

## డ్రోన్ పర్యవేక్షణ అవగాహన బోర్డులు, మైక్ సిస్టంలతో కొత్త చర్యలు

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 11సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఆదేశాల మేరకు రాజమండ్రి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పోలీసులు విస్తృత చర్యలు చేపడుతున్నారు. ట్రాఫిక్ డీఎస్పీ వై. శ్రీకాంత్ ఆధ్వర్యంలో నగరంలోని కీలక జంక్షన్ల వద్ద సమగ్ర పరిశీలన నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జంక్షన్ల వద్ద ట్రాఫిక్ పరిస్థితులను మెరుగుపరచడానికి డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టగా, జీబ్రా లైన్లు, సిగ్నల్ వ్యవస్థ, ఫ్రీ లెఫ్ట్ వంటి సౌకర్యాల అవసరాన్ని గుర్తించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అనుగుణంగా మార్పులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నగరంలోని జైల్ రోడ్, ఏవి అప్పారావు రోడ్, జెఎన్ రోడ్ వంటి ప్రధాన రహదారులపై మొత్తం 60 ట్రాఫిక్ అవగాహన బోర్డులను ఏర్పాటు చేశారు. ఇవి ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంపొందించడంలో కీలకంగా మారనున్నాయి. దేవి చౌక్, తాడితోట వంటి రద్దీ ప్రాంతాల్లో రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణలను గుర్తించి, మున్సిపల్ కార్పొరేషన్‌తో కలిసి తొలగించే చర్యలు ప్రారంభించారు. అలాగే ముఖ్యమైన జంక్షన్ల వద్ద మైక్ సిస్టంలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు నిర్ణయించారు. మొదటగా డీటీసీ జంక్షన్ వద్ద ఈ వ్యవస్థను అమలు చేసి, తదనంతరం ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నారు. ఇటీవల రూపొందించిన ట్రాఫిక్, హెల్మెట్ అవగాహనపై షార్ట్ ఫిల్మ్స్‌ను నగరంలోని ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి ఉల్లంఘనలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10,000 జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. రాజమండ్రి ప్రజలందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించి రవాణా సౌకర్యాలను సజావుగా కొనసాగించేందుకు తోడ్పడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com